జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 8 జూలై 2026 పేజీలు : 8



## ఆర్కే న్యూటెక్ గనిలో కార్మికుల బైఠాయింపు.. యాజమాన్య హామీతో విరమణ




## సింగరేణిలో భారీగా మైనింగ్ అధికారుల బదిలీలు



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో పరిపాలనా అవసరాల దృష్ట్యా 18 మంది మైనింగ్ అధికారులను తక్షణమే అమల్లోకి వచ్చేలా బదిలీ చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ సెల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం ఏజీఎం డి. రామస్వామి యెలందు ఏరియా జీఎం కార్యాలయం నుంచి భూపాలపల్లి ఏరియా ఏఓ-8 గ్రూప్కు, డీజీఎం బి. కృష్ణ ప్రసాద్ భూపాలపల్లి ఏరియా క్యూఎం నుంచి శ్రీరాంపూర్ ఏరియా జీఎంకు ఎస్ఓగా, డీజీఎం జి.వి.ఎన్. విజయకుమార్ కార్పొరేట్ ఎస్ఎంటీసీ నుంచి భూపాలపల్లి ఏరియా జీఎంకు ఎస్ఓగా, డీజీఎం జి. శంకర్ ఆర్జీ-3 ఎస్ఎంఎస్ ప్లాంట్ నుంచి కార్పొరేట్ ఎస్ఎంటీసీ ఆర్జీఎంగా, డీజీఎం ఈనగంధుల స్వామిరాజు జైపూర్ ఎస్టీపీపీ నుంచి బెల్లంపల్లి ఏరియా ఏఎస్ఓ (సేఫ్టీ)గా బదిలీ అయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**గిరిజన ప్రాంతంలో నూతన పాఠశాల భవనం ప్రారంభం**



గిరిజన విద్యార్థులకు వారి ఆవాసాల్లోనే నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం భీంపూర్ మండలం టెక్డిగూడ గ్రామంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరైప్రారం భించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను కలెక్టర్ ప రిశీలించి, వారి నైపుణ్యాలకు సంతృప్తి చెంది అభినందించారు.

## రక్షణను విస్మరించి సాధించే ఉత్పత్తి వ్యర్థం



రక్షణను విస్మరించి సాధించే ఉత్పత్తి వ్యర్థమని, రక్షణ సూత్రాలు గోడలపై రాసి ఉంచడానికే కాకుండా ప్రతి ఉద్యోగి ఆచరణలో పాటించినప్పుడే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పీ--3 గనిలో అధికారులు సూపర్వైజర్లు, ఉద్యోగులకు నిర్వహించిన సేఫ్టీ అవగాహన సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలతో అవినీతి నాయకుడిని మచ్చలేని నాయకుడిగా చూపించలేరు

**చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ**



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి):** అబద్ధపు ప్రచారాలు చేసి అవినీతి నాయకుడిని మచ్చలేని వ్యక్తిగా ప్రజలను నమ్మించే ప్రయత్నాలు ఎంత చేసినా ఫలించవని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు సదరు నాయకుడి రాజకీయ, ఆర్థిక ఎదుగుదల గురించి పూర్తిగా తెలుసునని అన్నారు. ఒక పేద కుటుంబం నుంచి వచ్చి కోట్లాది రూపాయల ఆస్తులకు ఎలా అధిపతిగా మారారో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. సుమారు రూ.10 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్ నిర్మాణ సమయంలో ఇసుక అక్రమ రవాణాపై రైతులు ఫోటోలు, వీడియోలు తీసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తన వ్యవసాయ క్షేత్రం వరకు ప్రత్యేక రహదారి వేసుకుని, వాగుల నుంచి ఇసుక తరలించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మీ నాయకుడి గొప్పలు చెప్పే ముందు, ఆయన ఫంక్షన్ హాల్‌లో వివాహాలు నిర్వహించిన పేద కుటుంబాలను అడిగితే అసలు వాస్తవాలు బయటపడతాయని అన్నారు. ప్రజాసేవకుడినని చెప్పుకునే ముందు ప్రజల విశ్వాసాన్ని సంపాదించేలా వ్యవహరించాలని సూచించారు. వివేక్ వెంకటస్వామిని తానే గెలిపించానని చెప్పుకునే నాయకుడు, ఇటీవల మంత్రి సమక్షంలో సవాల్ చేసినప్పటికీ మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఎంతమంది కౌన్సిలర్లను గెలిపించగలిగారో ప్రజలకు తెలుసని అన్నారు. ఒక వార్డులో ప్రజా సమస్యలపై పోరాడి, కేసులు ఎదుర్కొని, ప్రజల ఆదరణతో గెలిచిన యువ కౌన్సిలర్‌ను ఎన్నికల తర్వాత డబ్బులు అడిగిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి రాజకీయాల్లో ఉన్న సమయంలో మీరు ప్రజల్లో లేరని, మీ కుటుంబానికి ఆయన చేసిన సహాయాన్ని మీ కుటుంబ సభ్యులే చెప్పగలరని అన్నారు. కాకా వెంకటస్వామి అండ లేకపోతే మీ కుటుంబ పరిస్థితి ఏమిటో చెన్నూరు నియోజకవర్గ ప్రజలను అడిగితే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో అహంకారంగా మాట్లాడుతూ "వారిని బొంద పెడతా, వీరిని బొంద పెడతా" అనే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. మత్తడి కేసులో ఉన్న నాయకులను హైదరాబాద్‌లో కలిసి కేసులు డీల్ చేస్తానంటూ డబ్బుల లావాదేవీలు మాట్లాడుకున్న చరిత్ర కూడా ప్రజలకు తెలుసని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యకర్తల ఖర్చుల కోసం ఇచ్చిన డబ్బులను సామాన్య కార్యకర్తలకు పూర్తిగా అందకుండా దాచుకున్న నీచమైన చరిత్ర కూడా ప్రజలకు తెలుసని విమర్శించారు. ఇప్పటికైనా అహంకారాన్ని వీడి ప్రజలకు నిజాయితీగా సేవ చేసి ప్రజాభిమానం సంపాదించాలని, డబ్బు ఉందనే అహంకారంతో మాట్లాడితే ప్రజలే తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని చెన్న సూర్యనారాయణ స్పష్టం చేశారు .

# ఆర్కే న్యూటెక్ గనిలో కార్మికుల బైఠాయింపు.. యాజమాన్య హామీతో విరమణ

**కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మేనేజర్ హామీ**

**ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు చొరవతో చర్చలు సఫలం**

**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం మొదటి షిఫ్ట్ సమయంలో కార్మికులు బైఠాయింపు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గని యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ సాధించారు. కార్మికులు గనిలో కోల్ కటింగ్ బిట్లు, డ్రిల్ రాడ్లు, లైన్‌మెన్ కీలలు, గిరిమిట్లు, జింక్‌తో పాటు వ్యక్తిగత రక్షణ పరికరాలు (సేఫ్టీ ఎక్విప్‌మెంట్) తీవ్ర కొరత ఉందని తెలిపారు. పని ప్రదేశాల్లో తగినంత గాలి, తాగునీటి సౌకర్యం లేకపోవడం, అండర్‌గ్రౌండ్‌లో అవసరమైన మెటీరియల్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేటగిరీ కార్మికులతో ఇతర పనులు చేయిస్తూ అదనపు పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. గనిలో ప్రమాదాలు లేదా గాయాల కారణంగా ఆసుపత్రికి వెళ్లిన కార్మికులకు బెడ్‌పై చేరితేనే సిక్ మస్టర్ వర్తిస్తోందని, చికిత్స అనంతరం ఇంటికి వెళ్లి బ్యాండేజ్ మార్పు, పరీక్షలు, మందుల కోసం తిరిగి ఆసుపత్రికి వచ్చిన రోజులను సిక్ మస్టర్‌గా పరిగణించడం లేదని, దీనివల్ల అనవసర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే నిరసన చేపట్టాల్సి వచ్చిందని కార్మికులు తెలిపారు. అనంతరం జెట్టి శంకర్రావు, ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి గని మేనేజర్ శ్రీనివాస్‌తో చర్చలు జరిపారు. చర్చల అనంతరం తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, మిగిలిన అంశాలపై ఉన్నతాధికారులు, ఏరియా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని మేనేజర్ హామీ ఇచ్చారు. యాజమాన్యం ఇచ్చిన హామీని కార్మికులకు వివరించిన జెట్టి శంకర్రావు వారిని సముదాయించడంతో కార్మికులు బైఠాయింపు ధర్నాను విరమించి యథావిధిగా విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు కలవైణి శ్యామ్, గరిగె స్వామి, పి. తిరుపతి రాజు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ల్యాగల శ్రీనివాస్, పిట్ కార్యదర్శి మహేందర్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఓటు హక్కు కోల్పోకుండా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉండాలి.



**జన్నారం,జూలై7(ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం చేప ట్టిన సర్ ప్రక్రియ లో భాగం గా ఇంటింటికి వెళ్లి బి.ఎల్.ఓ లు ఇచ్చే ఫారాలు ఎలా నింపాలో తెలి యక వృద్ధులు నిరక్షరాస్యులు, దివ్యాంగు లు, ఒంటరిగా నివసించే మహిళ లు ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బందెల ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కరు కూడ ఓటు హక్కును కోల్పోకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారికి అండగా నిలవాలని కోరారు.

# మంత్రి వివేక్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**చెన్నూరు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



**మంచిర్యాల , 7, జూలై (ప్రజా జ్యోతి):** చెన్నూరు మున్సిపాలి టీతో పాటు చెన్నూరు నియో జకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు మంత్రి వివేక్ వెంకటస్వామిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెన్నూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెన్నూరు నియోజక వర్గంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, చెన్నూరు పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, బస్ డిపో, అంబేద్కర్ చౌక్ నుంచి చెరువు కట్ట వరకు రోడ్డు విస్తరణ, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అమృత్ పథకం కింద మూడు తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధిని జీర్ణించుకోలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మైనారిటీ హాస్టల్‌కు వెళ్లి భోజనం చేసిన అనంతరం రాత్రి వేళ పిల్లల ప్లేట్లలో కారంపొడి వేసి, ప్రతిరోజూ ఇలాంటి భోజనం పెడుతున్నారని అసత్య ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదని భావిస్తే సంబంధిత జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, కానీ ఎమ్మెల్యే, మంత్రిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు దిగడం సమంజసం కాదన్నారు. మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో అక్రమాలు, ఇసుక దందాకు పాల్పడిన నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, అదే కక్షతో ఇప్పుడు మంత్రిపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పిల్లలకు సంబంధం లేని వ్యక్తులు రాత్రి వేళ హాస్టల్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశిస్తే వారిపై పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రౌడీయిజాన్ని బీఆర్ఎస్ నాయకులు అనుసరిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి వ్యవహారాలకు స్థానం లేదని విమర్శించారు. మంత్రి వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసి పరుష పదజాలంతో దూషించిన వ్యక్తులపై వెంటనే పోలీసు కేసులు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్, బెల్లంకొండ కరుణాసాగర్, అంకా గౌడ్, లింగంపల్లి మహేష్, పాతల నాగరాజ్, చెన్నూరు రాజేష్, చెన్న వెంకటేష్, తనుగుల సతీష్, సలీం, సాహిర్, ఖలీల్, కరీం, ఇబ్రహీం, తనుగుల రవి, సుంకరి సంతోష్, బ్రహ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు అజ్జు, పెండ్యాల సాగర్, కో–ఆప్షన్ సభ్యులు సాధన బోయిన కృష్ణ, సాహిర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణను విస్మరించి సాధించే ఉత్పత్తి వ్యర్థం

**రక్షణ సూత్రాలు గోడల మీదకే పరిమితం కాకుండా ఆచరణలో పాటించాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**





**మంచిర్యాల, జూలై 7 (ప్రజా జ్యోతి):** రక్షణను విస్మరించి సాధించే ఉత్పత్తి వ్యర్థమని, రక్షణ సూత్రాలు గోడలపై రాసి ఉంచడానికే కాకుండా ప్రతి ఉద్యోగి ఆచరణలో పాటించినప్పుడే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పీ--3 గనిలో అధికారులు సూపర్వైజర్లు, ఉద్యోగులకు నిర్వహించిన సేఫ్టీ అవగాహన సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గని అధికారుల నుంచి గత నాలుగు సంవత్సరాలుగా చోటుచేసుకున్న ప్రమాదాల వివరాలను తెలుసుకుని సమీక్షించారు. ఇటీవల సంభవించిన ప్రమాదాలపై కూడా సమగ్రంగా విశ్లేషణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఏజెంట్ రవికుమార్ మాట్లాడుతూ, చాలా రోజులుగా ఉత్పత్తి, ఉత్పాదకతలో వెనుకబడిన ఎస్ఆర్పీ--3 గని గత నెలలో 100 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంతో పాటు మెరుగైన ఓఎంఎస్ నమోదు చేయడం గర్వకారణమని అన్నారు. అయితే అదే సమయంలో గత నెల రోజులుగా గనిలో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడం తీవ్ర విచారకరమని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎస్ఆర్పీ--3 గనిని ప్రమాదరహిత గనిగా తీర్చిదిద్దాలని, జనరల్ మేనేజర్ సూచించిన రక్షణ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్న ప్రమాదం జరిగినా దాని ప్రభావం మొదట ఉద్యోగిపై, ఆ తర్వాత అతని కుటుంబంపై, తద్వారా యాజమాన్యంపై పడుతుందని అన్నారు. "ఏదైతే అదైంది" అనే నిర్లక్ష్య ధోరణిని పూర్తిగా విడనాడి ప్రతి ఒక్కరూ రక్షణ నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాలని సూచించారు. ముందుగా సర్దార్, కోల్‌కట్టర్‌తో కలిసి ఫేస్‌లోకి వెళ్లి రూఫ్ టెస్ట్ నిర్వహించిన తర్వాత మాత్రమే బోల్టింగ్, సపోర్టింగ్ పనులు పూర్తి చేసి తదనంతరం ఉద్యోగులను పనికి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. "మదిలో సేఫ్‌గా ఉండాలని అనుకోవడం మాత్రమే సరిపోదు. ఎస్ఓపీలు, సీఓపీలు పూర్తిగా పాటిస్తూ సురక్షితంగా పనిచేస్తేనే నిజమైన రక్షణ సాధ్యమవుతుంది. రక్షణను విస్మరించి సాధించే ఉత్పత్తి పూర్తిగా వ్యర్థమే" అని స్పష్టం చేశారు. రక్షణ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, అవసరమైన మెటీరియల్స్ ఎల్లప్పుడూ సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, వాటిని ఆచరణలో అమలు చేసినప్పుడే రక్షణ ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఒకరి తప్పులను మరొకరు ఎత్తిచూపుతూ పరస్పర ఆరోపణలకు పరిమితం కాకుండా, అందరూ సమన్వయంతో పనిచేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ వెంకటరావు, రక్షణ అధికారి మహేందర్, సంక్షేమ అధికారి వెంకన్న, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అంబాల రవి, అధికారులు, సూపర్వైజర్లు, మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా రాయబారిని కలిసిన పెద్దపల్లి ఎంపీ జి. వంశీ కృష్ణ గడ్డం



**మంచిర్యాల , 7, జూలై (ప్రజాజ్యో తి):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యు డు జి. వంశీ కృష్ణ గడ్డం మంగ ళవారం న్యూఢిల్లీ లోని తన అధికారిక నివాసంలో జువాన్ కార్లోస్ మార్సాన్ అగ్విలెరాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్యూబాలోని ప్రస్తుత పరిస్థితులు, భారత్--క్యూబా దేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్తులో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించే అంశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజల మధ్య పరస్పర సంబంధాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ గడ్డం భారత్--క్యూబా దేశాల మధ్య ఉన్న చారిత్రాత్మక స్నేహ సంబంధాలను గుర్తు చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో మధ్య నెలకొన్న స్నేహపూర్వక అనుబంధం ఇరు దేశాల ద్వైపాక్షిక సహకారానికి బలమైన పునాది వేసిందని తెలిపారు .అలాగే తన తాత, దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాకా వెంకట స్వామి, ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహిత సహచరుడిగా భారత్--క్యూబా సంబంధాలు బలోపేతమైన చారిత్రక కాలానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారని గుర్తు చేశారు. ఆ వారసత్వ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు దేశాల మధ్య సహకారం, పరస్పర అవగాహన, ప్రజల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలో పేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన తెలిపారు .స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ భారత్--క్యూబా సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని ఎంపీ జి. వంశీ కృష్ణ గడ్డం అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**కేజీబీవీ అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సందర్శించిన ఆయన, అక్కడ నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, భోజనశాల, వంటగది పనులను పరిశీలించారు. మండల విద్యాధికారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఏఈఈ (ఈడబ్ల్యూఐడీసీ), కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, కార్పొరేటర్‌తో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై మున్సిపల్ అధికారులతో చర్చించిన ఆయన, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను తనిఖీ చేసి, అక్కడికి వచ్చిన ఓటర్లతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చదువే అభివృద్ధికి బాట సర్పంచ్



**ఆసిఫాబాద్ జూలై 7 (ప్రజా జ్యోతి)** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం గ్రామపంచాయత్ సమేల గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలను స్థానిక సర్పంచ్ వాడ్గురే సంతోష్ సందర్శించి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. పాఠ్యపుస్తకంలోని అంశాలను సులభంగా వివరిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యతోనే వ్యక్తి, సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జాధవ్ సచిన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు విద్యాభివృద్ధికి తోడ్పడడం విద్యార్థులకు మంచి ప్రేరణనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు భోజనశాల నిర్మాణాన్ని కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. పాఠశాలలోని తరగతి గదులు, వసతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అలాగే విద్యార్థుల నమోదు సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేమనపల్లి మండలంలోని గొలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, వాటిని సేకరించి బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం తప్పనిసరిగా సమర్పించాలని, లేనిపక్షంలో ఓటు కోల్పోయే అవ కాశం ఉంటుందని హెచ్చరించారు. బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత ప్రజలకు ఫారాలు నింపడంలో సహకరించాలని సూచించారు. డబుల్, షిఫ్టెడ్, మరణించిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. తదనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ సిబ్బంది హాజరు, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పెండెన్సీని సమీక్షించారు. భూభారతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనల మేరకు నిర్ణీత గడువులో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కూడా సందర్శించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయికృష్ణ, ఎంపీడీవో కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారు లు పాల్గొన్నారు.

# తాడిచెర్ల బొగ్గు బ్లాక్-2 సింగరేణికి కేటాయింపు దిశగా కేంద్రం సానుకూలం

**ఇతర ప్రాజెక్టులపైనా హామీలు..**
**ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి బీఎంఎస్ కృతజ్ఞతలు**



**మంచిర్యాల , 7, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థకు చెందిన భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల బొగ్గు బ్లాక్–2ను సింగరేణి సంస్థకు కేటాయించే దిశగా కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని, దీంతో సింగరేణి భవిష్యత్తుకు కీలకమైన ముందడుగు పడిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (ఎస్‌సీఎంకే ఎంఎస్––ఏబీకేఎంఎస్––బీఎంఎస్) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (ఎస్‌సీఎంకేఎంఎస్––ఏబీకేఎంఎస్––బీఎంఎస్) తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు మాట్లాడుతూ, గత జూన్ 30న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని సంఘం ప్రధాన కార్యదర్శి కే. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసి తాడిచెర్ల బొగ్గు బ్లాక్–2ను సింగరేణికి కేటాయించాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించిందని, సింగరేణిలో ప్రస్తుతం బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గిపోతుండటంతో భవిష్యత్తులో కొన్ని గనులు మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో వేలాది మంది కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్–2లో సుమారు 277 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, బొగ్గు తవ్వకాలలో సింగరేణికి ఉన్న అపార అనుభవం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన యంత్రాంగం, మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును సింగరేణికే అప్పగించాలని వినతిపత్రంలో కోరినట్లు వివరించారు. ఈ వినతిపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, కోల్ బ్లాకులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా సింగరేణికి కేటాయించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు బీఎంఎస్ నాయకులు తెలిపారు . అలాగే మర్యాదురం పీకే ఓసీ–సీ డీప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపినట్లు వివరించారు .ఇదే సందర్భంగా ఇల్లందు ప్రాంతంలోని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించేలా సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించినట్లు సంఘం పేర్కొంది. తాడిచెర్ల బ్లాక్–2లో సింగరేణి కార్మికులకు తగిన అవకాశాలు కల్పించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి సూచించారని, తాడిచెర్ల బ్లాక్–2 సింగరేణికి లభించడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని, సుమారు 14 వేల మంది కార్మికుల ఉపాధి భద్రతకు శాశ్వత భరోసా లభిస్తుందని బీఎంఎస్ నాయకులూ అభిప్రాయపడ్డారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం "కార్మికుల సంక్షేమం –– పరిశ్రమ ప్రగతి –– దేశాభివృద్ధి" అనే సిద్ధాంతంతో తమ సంఘం నిరంతరం పనిచేస్తుందని ,ఈ విజయానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సింగరేణి కార్మికులందరూ సంఘీభావంతో ఎస్‌సీఎంకేఎంఎస్––ఏబీకేఎంఎస్––బీఎంఎస్‌కు మద్దతు ఇవ్వాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## గిరిజన భూముల్లో ఫామ్ హౌస్ నిర్మాణం..




**మందమర్రి, జూలై 07(ప్రజాజ్యోతి):** మందమర్రి మండల తహసిల్దార్ పి. సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారికి సమీపంలో సీలింగ్ పట్టా భూమి సర్వే నెంబర్ 347/2, మూడు ఎకరాల 20 గుంటల భూమిలో అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. 1/70 యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అన్నారు. సదరు భూ యజమాని అట్టి భూమిని గిరిజన ఇతరులకు అమ్మకం చేస్తారని, అక్రమ నిర్మాణం జరుగుతున్న భూమి పట్టాను రద్దుచేసి భూమిని స్వాధీన పరుచుకుని పట్టణ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గోమాస బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు సహించొద్దు.. షీ టీమ్స్‌ను ఆశ్రయించండి.

**తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.**



**మందమర్రి, జూలై 07 (ప్రజాజ్యోతి ):** మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని మంచిర్యాల జిల్లా షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు సూచించారు. షీ టీమ్ ఎస్.ఐ హైమ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, ట్రాఫిక్ నిబంధనలు, టీ–సేఫ్ యాప్ వినియోగం, షీ టీమ్స్ అందిస్తున్న సేవల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్––100కు ఫోన్ చేయాలని, అలాగే రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వేధింపులకు గురైన మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని షీ టీమ్ పోలీసులు కోరారు. కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుళ్లు శ్రవణ్, శ్రీలత, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్




**జన్నారం,జులై7(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు బి సెక్షన్ సూపరిడెంట్ తో కలిసి మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు,భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను, భూ సంబంధిత సర్వీసులను నిబంధనల ప్రకారం వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్కయ్య,గిర్దావర్ వెంకటేశం,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# వాంకిడి హాస్టల్‌లో సెల్‌ఫోన్ మాయ





**పర్యవేక్షణ లేకపోవడంతో చదువుపై నిర్లక్ష్యం**

**తల్లిదండ్రుల ఆందోళన – ఆకస్మిక తనిఖీలు కావాలి**

**అధ్యయన సమయంలోనూ మొబైల్ వినియోగం**

**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి** ప్రభుత్వం పేద, గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం హాస్టళ్లను నిర్వహిస్తున్నా, వాంకిడి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కు అనుబంధ హాస్టల్‌లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధ్యయన సమయాల్లో సైతం కొందరు విద్యార్థులు సెల్‌ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారని, దీనికి వాచ్‌మెన్, వార్డెన్ల పర్యవేక్షణ లోపమే కారణమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుపై దృష్టి తగ్గుతోంది ప్రభుత్వం ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాం కల్పిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే హాస్టల్‌కు వెళ్లిన తర్వాత సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు సోషల్ మీడియా, వీడియోలు, ఆన్‌లైన్ గేమ్స్‌లో సమయం వృథా చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "రోజంతా కష్టపడి పిల్లలను చదివించాలనే ఆశతో హాస్టల్‌లో చేర్పిస్తున్నాం. కానీ వారు సెల్‌ఫోన్‌లకు అలవాటు పడుతున్నారనే సమాచారం వస్తోంది. ఇది బాధాకరం" అని పలువురు తల్లిదండ్రులు అన్నారు.

**పర్యవేక్షణ బలోపేతం చేయాలి**

అధ్యయన వేళల్లో వార్డెన్లు, వాచ్‌మెన్లు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని, అనుమతి లేకుండా విద్యార్థుల వద్ద సెల్‌ఫోన్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. హాస్టల్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తేనే విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని అభిప్రాయపడుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోడు రైతులకు సాగు భూములు ఇవ్వాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**కలెక్టరేట్ ఎదుట బాధిత రైతులతో కలిసి ధర్నా**



**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామ శివారులో అటవీ శాఖ అధికారులు భూమిని స్వాధీనం చేసుకుని ట్రెంచ్ ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బాధిత పోడు రైతులతో కలిసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను తిరిగి తమకే అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత రైతులు దుక్కి దున్ని విత్తనాలు వేసిన సమయంలో అటవీ శాఖ అధికారులు వచ్చి సాగు భూముల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకోవడం అన్యాయమని మండిపడ్డారు. 40--50 ఏళ్లుగా సాగులో ఉన్న భూములను ఇప్పుడు అటవీ భూముల పేరుతో స్వాధీనం చేసుకోవడం సరైంది కాదన్నారు. ఈ ఏడాది రైతులకు సాగు చేసే అవకాశం కల్పించాలని, వచ్చే ఏడాది రెవెన్యూ--అటవీ శాఖల సంయుక్త సర్వే నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు రైతులకు అన్యాయం జరిగితే బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సర్ ప్రక్రియపై విమర్శలు

**క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యమంటూ ఆగ్రహం**

**గడువు నెలరోజులు పొడిగించాలని ప్రజల డిమాండ్**



**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి** జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఆశించిన వేగంతో సాగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు చేయాల్సిన సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు చాలాచోట్ల క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో చాలామందికి బీఎల్ఏలు ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా నింపకపోవడంతో సర్వే ప్రక్రియ నత్తనడకన సాగుతోందని విమర్శిస్తున్నారు. కొందరు నాయకులు ప్రచారానికే పరిమితమై, ప్రక్రియ పర్యవేక్షణపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు అంటున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ప్రక్రియ 50 శాతం కూడా పూర్తి కాలేదని ప్రచారం జరుగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే అర్హులైన పలువురు ఓటర్లు జాబితాలో నమోదుకాక ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొంటున్న ప్రజలు, సర్ ప్రక్రియ గడువును మరో నెల రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, బీఎల్ఏలను పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయికి పంపించి ఇంటింటికీ అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణిలో భారీగా మైనింగ్ అధికారుల బదిలీలు




**మంచిర్యాల , 7, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో పరిపాలనా అవసరాల దృష్ట్యా 18 మంది మైనింగ్ అధికారులను తక్షణమే అమల్లోకి వచ్చేలా బదిలీ చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం ఏజీఎం డి. రామస్వామి యెలందు ఏరియా జీఎం కార్యాలయం నుంచి భూపాలపల్లి ఏరియా ఏఓ-8 గ్రూప్‌కు, డీజీఎం బి. కృష్ణ ప్రసాద్ భూపాలపల్లి ఏరియా క్యూఎం నుంచి శ్రీరాంపూర్ ఏరియా జీఎంకు ఎస్ఓగా, డీజీఎం జి.వి.ఎన్. విజయకుమార్ కార్పొరేట్ ఎస్ఎంటీసీ నుంచి భూపాలపల్లి ఏరియా జీఎంకు ఎస్ఓగా, డీజీఎం జి. శంకర్ ఆర్జీ-3 ఎస్ఎంఎస్ ప్లాంట్ నుంచి కార్పొరేట్ ఎస్ఎంటీసీ ఆర్‌జీఎంగా, డీజీఎం ఈనగంధుల స్వామిరాజు జైపూర్ ఎస్టీపీపీ నుంచి బెల్లంపల్లి ఏరియా ఏఎస్ఓ (సేఫ్టీ)గా బదిలీ అయ్యారు. అలాగే అదనపు మేనేజర్ ఈజ్జగిరి శివయ్య శ్రీరాంపూర్ ఆర్‌కే-5 ఇంక్లైన్ నుంచి ఆర్జీ-1 జీడీకే-2 ఢ 2ఏ మేనేజర్‌గా, అదనపు మేనేజర్ కుమారస్వామి తొటావర్ కేటీకే ఓసీ-3 (భూపాలపల్లి) నుంచి భూపాలపల్లి ఏరియా క్యూఎంగా, డిప్యూటీ మేనేజర్ జైపాల్ జాదవే జీడీకే-1 ఇంక్లైన్ (ఆర్జీ-1) నుంచి బెల్లంపల్లి ఏరియా పర్యావరణ విభాగానికి, డిప్యూటీ మేనేజర్ దుడిపాల అశోక్ ఏపీఏ ఏఎల్‌పీ నుంచి ఆర్జీ-3లోని ఆర్‌జీ ఓసీ-2కు, డిప్యూటీ మేనేజర్ అరిగెల కిరణ్ కుమార్ ఐకే-1ఏ ఇంక్లైన్ (శ్రీరాంపూర్) నుంచి కార్పొరేట్ సీఎంసీకి బదిలీ అయ్యారు. ఇక సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం. శ్రావణ్ కుమార్ శ్రీరాంపూర్-1 ఇంక్లైన్ నుంచి మణుగూరు కేకేఓసీకి, సూపరింటెండింగ్ ఇంజినీర్ అడ్లూరి హరీష్ బెల్లంపల్లి పర్యావరణ విభాగం నుంచి జైపూర్ ఎస్టీపీపీకి, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజినీర్ చప్పిడి శివకుమార్ జీడీకే-1 ఇంక్లైన్ నుంచి సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-2కు, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజినీర్ అసారి మల్లికార్జున యాదవ్ ఆర్జీ-1 నుంచి కార్పొరేట్ ఐడీపీఎం విభాగానికి బదిలీ చేశారు. అదేవిధంగా సీనియర్ అండర్ మేనేజర్లు విజయ్ కుమార్ సోనీ, కె. సామ్సన్, బల్మీకీ అర్జున్ సింగ్తో పాటు అండర్ మేనేజర్ సయ్యద్ అయాజుల్లాలను ఏపీఏలోని ఏఎల్‌పీ నుంచి ఆర్జీ-3 ఏరియాలోని ఆర్‌జీ ఓసీ-2కు బదిలీ చేశారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న 5, 10, 12, 13వ నంబర్ల బదిలీలు సంబంధిత అధికారుల అభ్యర్థన మేరకు జరిగాయని స్పష్టం చేశారు. బదిలీ అయిన అధికారులు జూలై 14లోపు ప్రస్తుత విధుల నుంచి రిలీవ్ అయి కొత్త స్థానాల్లో చేరాలని ఆదేశించారు. ఈ బదిలీల వల్ల సింగరేణి వివిధ ఏరియాల్లో పరిపాలనా పునర్వ్యవస్థీకరణకు ఊతం లభించనుంది.

## సింగరేణి భవిష్యత్ అవసరాల దృష్ట్యా తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు

కేంద్రానికి చేసిన విజ్ఞప్తి ఫలించింది

ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్



**మంచిర్యాల, 7,జూలై (ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలు, దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు, నూతన ఓపెన్‌కాస్ట్ గనుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరిన మేరకు తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) కు కేటాయించడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గతంలో పలుమార్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి తాడిచర్ల ఓపెన్‌కాస్ట్--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల--2 బ్లాక్‌ను సింగరేణికే కేటాయిస్తున్నట్లు స్వయంగా ఫోన్ ద్వారా తనకు తెలియజేశారని అన్నారు.ఈ నిర్ణయంపై ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి కూడా హర్షం వ్యక్తం చేశారు. కాగా తాడిచర్ల--2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న తాడిచర్ల బ్లాక్--2 బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) కు కేటాయించినట్లు తెలిపారు. ఈ కేటాయింపులకు సంబంధించిన కీలక ఫైలుపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఢిల్లీలో సంతకం చేసినట్లు తెలుస్తుంది.తాడిచర్ల--2 బొగ్గు గనిలో సుమారు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఈ బ్లాక్ ద్వారా 40 నుంచి 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా బొగ్గు ఉత్పత్తి చేయవచ్చని అధికారుల ద్వారా తెలిసింది. దీని ద్వారా సింగరేణి సంస్థకు సుమారు రూ.64 వేల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని, కోల్‌బెల్ట్ ప్రాంతంలో సుమారు 1,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం (ఆక్షన్) నిర్వహించకుండా నేరుగా ఈ మైనింగ్ లీజును సింగరేణి సంస్థకే కేటాయించడం సంస్థ భవిష్యత్‌కు ఎంతో మేలు చేసే నిర్ణయమని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

## అక్రమ ఇసుక రవాణాపై సర్పంచ్ చర్య

రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసులకు అప్పగింత



**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక సర్పంచ్ చునార్కర్ సతీష్ మంగళవారం పట్టుకుని పోలీసులకు అప్పగించారు.మండల పరిధిలో అనుమతి లేకుండా ఇసుక రవాణా జరుగుతోందనే సమాచారం అందడంతో సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అడ్డుకుని వాంకిడి పోలీస్ స్టేషన్‌కు తరలించి అప్పగించారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చునార్కర్ సతీష్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణాపై అప్రమత్తంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## జులై 10న విద్యాసంస్థల బంద్

విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



**ఆసిఫాబాద్, జూలై 7 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10న నిర్వహించనున్న కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రకటించాయి. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇటంకర్ తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, యూనివర్సిటీల్లో మెస్ బకాయిలను రద్దు చేయాలని, నర్సింగ్ విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించాలని, ఇంజినీరింగ్ కళాశాలల్లో డొనేషన్ల పేరుతో వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూలై 10న జరిగే బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాకేష్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్, లెనిన్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సమీర్, కార్యదర్శి తరుణ్, నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుమురం భీమ్ ప్రాజెక్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం

**సామర్థ్యం 10 నుంచి 4 టి.ఎం.సి కు తగ్గుదల**

**మరమ్మత్తులు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్**

**ఆసిఫాబాద్ జులై 7 ప్రజా జ్యోతి** జిల్లాలోని కుమురం భీమ్ ప్రాజెక్ట్ నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆరోపించారు. 2007లో 10 టి.ఎం.సి సామర్థ్యంతో, 45,500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఆనకట్ట కుంగిపోవడంతో ప్రస్తుతం 4 టి.ఎం.సి కు పడిపోయిందని సోమవారం ఆయన తెలిపారు. కుమురం భీమ్ ఇచ్చిన "జల్, జంగల్, జమీన్" నినాదాల్లో మొదటిదైన 'జల్' జిల్లా ప్రజలకు దక్కడం లేదన్నారు. నవేగూడ, ఘాట్ జనగాం, తేజాపూర్ వరకు కెనాల్ నిర్మించినా నీరు విడుదల చేయకపోవడంతో రైతులు బోర్లు వేసుకుని వ్యవసాయం చేసుకుంటున్నారని చెప్పారు. ఆనకట్ట బలహీనపడటంతో మిషన్ భగీరత తాగునీటి సరఫరాకు కూడా ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు వస్తే ఆనకట్ట పూర్తిగా ధ్వంసమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ఇంచార్జి మంత్రి సీతక్క ఇచ్చిన హామీ మేరకు మరమ్మత్తులు చేపట్టలేదని, ప్రస్తుత ఇంచార్జి



మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి కూడా ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే నవేగూడ, ఖిరిడీ, ఘాట్ జనగాం, తేజిగూడ, జైత్పూర్, బోర్దా, గుండి గ్రామాల ప్రజలతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, నాయకులు వెంకటేష్, శ్రీరామ్, గోపాల్ పాల్గొన్నారు.

## నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్--12 పై అనిశ్చితి... బొగ్గు కార్మికుల భవిష్యత్తు ఏమిటి?

**విశ్లేషకులు,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆళవందార్ వేణు మాధవ్**

**మంచిర్యాల , 7, జూలై (ప్రజాజ్యోతి):** దేశ బొగ్గు పరిశ్రమలో ప్రతి ఐదేళ్లకోసారి జరిగే జాతీయ బొగ్గు వేతన ఒప్పందం లక్షలాది మంది కార్మికులు, అధికారులు, వారి కుటుంబాల జీవితాలను ప్రభావితం చేసే అత్యంత కీలకమైన ఒప్పందం. ప్రస్తుతం నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ --11 గడువు ముగియడంతో నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్--12 అమలుపై దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికుల్లో ఆసక్తితో పాటు ఆందోళన కూడా నెలకొందని,విశ్లేషకులు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు .కొత్త వేతన ఒప్పందానికి ముందు జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ ఏర్పాటు తప్పనిసరి. ఈ కమిటీలో యాజమాన్యం మరియు గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి వేతనాలు, అలవెన్సులు, సేవా నిబంధనలు, సంక్షేమ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. అందువల్ల జెబిసిసిఐ ఏర్పాటు ఆలస్యం అయితే, మొత్తం వేతన ఒప్పంద ప్రక్రియ కూడా ఆలస్యమవుతుందన్నారు. ప్రస్తుతం ట్రేడ్ యూనియన్ల ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం కలకత్తా హైకోర్టులో పెండింగ్‌లో ఉండటం ఒక ప్రధాన అడ్డంకిగా మారింది. ఏయే కార్మిక సంఘాలకు ఎంత ప్రాతినిధ్యం కల్పించాలనే వివాదం పరిష్కారం కాకపోతే జెబిసిసిఐ-12 ఏర్పాటు కూడా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని తెలిపారు . మరోవైపు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్స్ అమలుపై కూడా చర్చ కొనసాగుతోంది. ఈ కోడ్స్ పూర్తిగా అమల్లోకి వస్తే, భవిష్యత్తులో సామూహిక వేతన చర్చల విధానం, పరిశ్రమలలో అమలవుతున్న ఒప్పందాల రూపురేఖలు మారే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కార్మిక సంఘాల్లో సహజంగానే ఆందోళన పెరుగుతోందన్నారు .బొగ్గు పరిశ్రమ దేశ ఇంధన భద్రతకు వెన్నెముక. విద్యుత్ ఉత్పత్తిలో ఇప్పటికీ బొగ్గు ప్రధాన ఇంధనంగా కొనసాగుతోంది. అలాంటి పరిశ్రమలో పనిచేసే కార్మికులకు సకాలంలో వేతన సవరణలు జరగకపోతే వారి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం, వైద్య



ఖర్చులు, పిల్లల విద్య వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుంటే వేతన ఒప్పందంలో జాప్యం కార్మికులపై అదనపు భారాన్ని మోపుతుందని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా యాజమాన్యం మరియు అన్ని కార్మిక సంఘాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుని, జాయింట్ బైపార్టైడ్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ--12ను వెంటనే ఏర్పాటు చేసి నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్--12 చర్చలను ప్రారంభించాలి. ఆలస్యమైతే లక్షలాది మంది ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. అయితే, ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలని, ప్రస్తుతం నేషనల్ కోల్ వేజ్ కమిటీ ఒప్పందం-12 రద్దు కాలేదు; అది నిలిచిపోలేదు. హైకోర్టు కేసు, ప్రాతినిధ్య వివాదం, లేబర్ కోడ్స్ వంటి కారణాల వల్ల జాప్యం జరిగే అవకాశం ఉందనే ఆందోళన మాత్రమే వ్యక్తమవుతోంది. అందువల్ల కార్మికుల్లో అనవసర భయాందోళనలు కాకుండా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని కార్మిక సంఘాలు ఐక్యంగా ముందుకు సాగడం అవసరం అని అన్నారు .బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి కార్మికుల శ్రమే మూలస్తంభం. వారి న్యాయమైన వేతనాలు, హక్కులు, సంక్షేమం కాపాడటం ప్రభుత్వం, యాజమాన్యం మరియు కార్మిక సంఘాల ఉమ్మడి బాధ్యత. నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్--12 సకాలంలో అమలులోకి రావడం ద్వారా మాత్రమే పారిశ్రామిక శాంతి నెలకొంటుంది, ఉత్పాదకత పెరుగుతుంది, కార్మికుల విశ్వాసం బలపడుతుందని, అందువల్ల జాయింట్ బైపార్టైడ్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ-12 ఏర్పాటును మరింత ఆలస్యం చేయకుండా, వెంటనే వేతన చర్చలను ప్రారంభించడం కాలానుగుణ అవసరం. అదే లక్షలాది బొగ్గు కార్మికుల న్యాయమైన ఆకాంక్ష అని వివరించారు .

## గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**- రాష్ట్ర పంచాయితీ రాజ్ అండ్ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క )**



**మంచిర్యాల, 7,జూలై (ప్రజా జ్యోతి):**రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా పరిషత్ సీఈవోలతో తెలంగాణ గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి.బి.జి. రాంజీ చట్టం అమలు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం తెలంగాణ గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించామని, దీనిపై జూలై 8 నుంచి 10వ తేదీ వరకు జిల్లా స్థాయిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీటి సరఫరా, చెత్త సేకరణ, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, కోతులు, కుక్కల బెడద నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంట ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయంగా అమలు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే విధంగా సెగ్రిగేషన్ షెడ్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. వి.బి.జి. రాంజీ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, గ్రామాల అభివృద్ధికి అంతర్గత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి.బి.జి. రాంజీ చట్టం, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ లీగ్ పోటీలకు రిత్విక్ ఎంపిక



**మంచిర్యాల, 7, జులై (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించిన సి-డివిజన్ క్రికెట్ లీగ్ పోటీలలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన రెడ్డి రిత్విక్ అండర్-14 విభాగానికి ఎంపికయ్యాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ పోటీల లో రిత్విక్ తన ప్రతిభను చాటుతూ అద్భుత ప్రదర్శన కనబరిచి ఎంపిక సాధించాడు. రిత్విక్ ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## క్రికెట్ లీగ్ పోటీలకు రిత్విక్ ఎంపిక



**మంచిర్యాల, 7, జులై (ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించిన సి-డివిజన్ క్రికెట్ లీగ్ పోటీలలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన రెడ్డి రిత్విక్ అండర్-14 విభాగానికి ఎంపికయ్యాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ పోటీలలో రిత్విక్ తన ప్రతిభను చాటుతూ అద్భుత ప్రదర్శన కనబరిచి ఎంపిక సాధించాడు. రిత్విక్ ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

**కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారుల సమావేశంలో ఆదేశాలు**






**ఖానాపూర్ జూలై 7( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, సత్వర వైద్యసేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, వైద్యసేవల అందుబాటుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, లోటుపాట్లు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15వ తేదీన మెడికల్ బోర్డు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)

**యాజమాన్యం ప్రకటన లేకుండానే తేదీ ఎలా ప్రకటిస్తారు ?**

**- ఎచ్ఎంఎస్ ప్రశ్నలు**

**సింగరేణి మెడికల్ బోర్డుపై గందరగోళం.. కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళన**




**మంచిర్యాల , 7, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి మెడికల్ బోర్డు నిర్వహణ అంశం ప్రస్తుతం కార్మికుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఈ నెల 15వ తేదీన మెడికల్ బోర్డు నిర్వహిస్తామని ప్రకటించగా, మరోవైపు ఎచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఈ ప్రకటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో కార్మికుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. గుర్తింపు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, యాజమాన్యంతో పలు దశల్లో జరిపిన చర్చలు సానుకూలంగా ముగియడంతో మెడికల్ బోర్డు నిర్వహణకు అంగీకారం లభించిందని, ఈ నెల 15వ తేదీన మెడికల్ బోర్డు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్ చేసిన కృషి ఫలితమే ఈ నిర్ణయమని వారు తెలిపారు. దాంతో సింగరేణి మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న అర్హత గల సింగరేణి కార్మికుల్లో ఆనందం కనిపించింది. తాము మెడికల్ అన్ ఫిట్ అయితే తమ వారసులకు సింగరేణిలో కొలువులు (ఉద్యోగాలు) వస్తాయని సంబరంగా ఉన్నారు. అయితే ఇక్కడ ట్విస్ట్ మొదలు అయింది. అయితే దీనిపై స్పందించిన ఎచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, మెడికల్ బోర్డు తేదీని ప్రకటించాల్సింది యూనియన్లు కాదని, అధికారికంగా సింగరేణి యాజమాన్యమే సర్క్యులర్ విడుదల చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఇప్పటివరకు యాజమాన్యం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. గతంలో కూడా మెడికల్ బోర్డు నిర్వహణ పేరుతో కార్మికులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం కల్పించలేదని, ఈసారి కూడా అలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. యాజమాన్యం స్వయంగా స్పందించి స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దాంతో మెడికల్ బోర్డు అంశం కార్మికులకు అత్యంత కీలకంగా మారింది. సింగరేణిలో అమలులో ఉన్న కారుణ్య నియామకాల విధానం ప్రకారం ఉద్యోగంలో ఉన్న కార్మికులు ఆరోగ్య సమస్యల కారణంగా మెడికల్ అన్‌ఫిట్ అయితే, నిబంధనల మేరకు వారి కుటుంబ సభ్యుల్లో కొడుకు, కూతురు లేదా కోడలు వంటి అర్హులైన వారసులకు ఉద్యోగ అవకాశం లభించే అవకాశం ఉంటుంది. దీంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు మెడికల్ బోర్డు కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ ఆలస్యం కావడం వల్ల అర్హులైన కుటుంబాలు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందుకంటే కార్మికుల సర్వీస్ అర్హత తగ్గిపోవడం ఒక కారణం రెండవది వారసుల వయస్సు ఉద్యోగానికి కావలసిన అర్హత కంటే పెరుగుతుండటం మరో కారణం అవుతున్నది. అందుకే సింగరేణి మెడికల్ బోర్డు త్వరగా పెట్టాలని డిమాండ్ పెరుగుతున్నది . ప్రస్తుతం కార్మికుల్లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న "గుర్తింపు సంఘం తేదీ ప్రకటించినా.. యాజమాన్యం అధికారిక ప్రకటన చేయకపోతే అసలు మెడికల్ బోర్డు ఖరారైందా..?" లేదా..? అని. అయితే సింగరేణి లో అధికారికంగా కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అగ్ర నాయకులు స్పష్టంగా తేదీని ప్రకటించారంటే యాజమాన్యం ను అడిగిన తర్వాతనే ప్రకటించారని స్పష్టం అవుతుతున్నది ఏది ఏమైనా సింగరేణి యాజమాన్యం కూడా ఇప్పటికైనా అధికారికంగా స్పందించి స్పష్టత ఇస్తేనే కార్మికుల్లో నెలకొన్న సందిగ్ధత, గందరగోళం తొలగే అవకాశం ఉందని కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేస్తాం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రావెల్లడి**



**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి )** జాతీయ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను సమగ్రంగా వివరించారు. ఇప్పటికే బూత్ లెవెల్ అధికారుల (బిఎల్ఓ ల) ద్వారా ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఓటర్లు నింపిన వివరాలతో కూడిన ఎన్యుమరేషన్ ఫారం లు జూలై 24 తేదీ వరకు తిరిగి తీసుకుంటారు అని వివరించారు. ప్రస్తుతం ఎన్యుమరేషన్ ఫాం ల స్వీకరణ, డిజిటలీకరణ ప్రక్రియ కూడా కొనసాగుతుందన్నారు. గడువులోగా డిజిటలీకరణ పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. ప్రతి బుధవారం ఈఆర్వోల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా లేవనెత్తిన అంశాలను కలెక్టర్ వివరించారు. ప్రజల్లో మరింత అవగాహన కలిగేలా ఆటోల ద్వారా టామ్ టామ్ చేసి ప్రచారం కల్పిస్తామని తెలిపారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు దేవీదాస్, మోహన్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం కోతిదేవుని ఆలయం లో హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం

**మనమంతా హిందువులం మన ధర్మం హైందవం**



**నిర్మల్ , జూలై 07(ప్రజా జ్యోతి ):**లక్ష్మణ్ చందా మండలంలోని ధర్మారం గ్రామంలో కోతి దేవుని ఆలయంలో మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మ జాగరణ తెలంగాణ సమితి లో భాగంగా అంశాకాలిక శాఖగా బాధ్యత వహిస్తున్న గుర్రంభాస్కర్ రావడం జరిగింది.మొట్టమొదటిగా లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో ప్రారంభించగా, రెండవ గ్రామమైనటువంటి ధర్మారం గ్రామంలో ప్రారంభించడం జరిగిందని, ప్రారంభానికి యువకులు ఎక్కువ సంఖ్యలో ముందుకు రావడంతో ఆయన ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంజనేయుడిని ప్రసన్నం చేసుకునేందుకు చాలామంది హనుమాన్ చాలీసా పటిస్తుంటారు. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఆంజనేయ స్వామి అనుగ్రహం బలం, రక్షణ, జ్ఞానం లభిస్తుందని అన్నారు. అందుకే హనుమాన్ చాలీసా చదివిన విన్న అంతా మంచే జరుగుతుందని భక్తులకు విజ్ఞప్తి చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం ప్రతి శనివారం మరియు మంగళవారం పారాయణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుల లింగం,రాజుల రఘు, రాజేశ్వర్, నారాయణ, అంజయ్య,ముత్యం,దీపక్, రాజుల వినయ్, కాషా లింగన్న, గుండ్ల ముత్యం పలువురు పాల్గొన్నారు.

# మారు మూల గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో మారు మూల భీంపూర్ మండలం బే ల్సారి రాంపూర్ గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఓ ఇంటి లబ్ధిదారులు కోవా వనిత - జ్ఞానేశ్వర్ దంపతుల గృహ ప్రవేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజ రైప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను కలెక్టర్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి నిర్మాణ ఖర్చులను, గృహ నిర్మాణ శాఖ ద్వారా ప్రభుత్వ ఆర్థిక సహాయం చెల్లింపులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసిం గ్ పిడి శంకర్, తహసీల్దార్, డి ఈ రమేష్, ఏఈ బావు సింగ్, సర్పంచ్ కేశవ్, లబ్ధిదారుల కు టుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వధశాలలకు చిన్న ఎడ్లను తరలిస్తున్న ముఠా అరెస్ట్

**9 చిన్న ఎడ్లు, 5 కిలోల మాంసం స్వాధీనం -- వాహనం సీజ్**

**జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు**

**టూ టౌన్ సీఐ కె. నాగరాజు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** జంతువులను అక్రమంగా వధ శాలలకు తరలిస్తూ చట్టాలను ఉల్లంఘించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొన సాగిస్తోందని, ఇలాంటి అక్ర మాలకు పాల్పడే వారిపై కఠి న చర్యలు తప్పవని టూ టౌ న్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు హెచ్చరించారు. గత రాత్రి టూ టౌన్ పోలీస్ స్టే షన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీలలో ఒక అను మానాస్పద వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో 9 చిన్న ఎడ్లను అమానుషంగా తాళ్లతో కట్టి వధశాలలకు తర లిస్తున్న ముఠా పట్టుబడింది. తనిఖీలో 5 కిలోల మాంసం కూడా స్వాధీనం చేసుకుని, ఎడ్లను తరలిస్తున్న వాహనా న్ని సీజ్ చేశారు. విచారణలో నింది తులు నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలా నికి చెందిన వారిగా గుర్తించారు. ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు, వెటర్నరీ వైద్యు డి ఆరోగ్య ధ్రువీకరణ పత్రం లేకుండానే జంతువులను అ క్రమంగా తరలిస్తున్నట్లు, అలాగే కొనుగోలుకు సంబంధించిన పత్రాలు కూడా లేవని పో లీసులు గుర్తించారు. స్వాధీ నం చేసుకున్న 9 చిన్న ఎడ్లను గోశాలకు తరలించి సంరక్షణ కు అప్పగించారు. ఈ ఘటన పై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తు న్నారు.

**నిందితుల వివరాలు**

ఎ1) అబ్దుల్ జహీర్ (29), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇంద ల్వాయి, నిజామాబాద్ జిల్లా.ఎ2) అబ్దుల్ నజీర్ (40), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇంద ల్వాయి, నిజామాబాద్ జిల్లా.ఎ3) అబ్దుల్ రఫీక్ (29), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇం దల్వాయి, నిజామాబాద్ జిల్లా. ఎ4) అబ్దుల్ బషీర్ ఏ బషీర్ ఖురేషి (32), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇంద ల్వాయి, నిజామాబాద్ జిల్లాలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చి నట్లు చెప్పారు. జంతువులను అక్రమంగా రవాణా చేయడం, వధించ డం, మాంసం అక్రమ వ్యాపారం నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇటువంటి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియ జేయాలని టూ టౌన్ సీఐ కె. నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## పాత్రికేయకుటుంబాన్ని పార్మర్శించిన బి ఆర్ ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**మున్సిపల్ వైస్ చైర్మన్ సోహెబ్ హుస్సేన్**



**ఖానాపూర్ జూలై 7 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని సీనియర్ పాత్రికేయులు షేక్ తన్వీర్ సోదరుడు, మున్సిఫ్ టీవీ ఛానెల్ రిపోర్టర్ షేక్ పర్వేజ్ కుమారుడు రెండు మాసాల పసికందు ఇటీవల మృతి చెందారు ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్ లు బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు మనో ధైర్యంతో మెలగాలని అన్నారు బీఆర్ఎస్ పార్టీ, నాయకులు ప్రదీప్ శ్రవణ్ సుమిత్ తోపాటుపట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార (జీసీసీ) సం స్థకు పూర్వవైభవం తీసుకు రండి

**జీసీసీ రాష్ట్ర చైర్మన్ కొట్నాక తిరుపతి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** గిరిజన సహకార సంస్థ జిసిసి సంబంధించిన మౌలిక వసతు లను మెరుగు పరచడానికి సంస్థ ను బలోపేతం చేయడానికి తగిన సహకారాన్ని అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి మంద మకరందం ను తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ కో ట్నాక తిరుపతి కోరారు. మంగళవారం ఉట్నూరు ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిని మర్యాదపూర్వకంగా క లిసి శాలువాతో సత్కరించారు. గిరిజన సహకార సంస్థ పరిధిలో ఉన్న డిఆర్ డిపో ల ను ఆధునికరించాలని, అవ సరమైన నిధులు ఐటిడిఏ ద్వారా సమకూర్చాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి అవ సరమైన ప్రతిపాదనలను సి ద్ధం చేయాలని జీసీసీ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ ను ఆదేశించారు. ఈ ప్రతిపా దనలను ప్రభుత్వానికి పంపి స్వామని తెలియజేశారు. అనంతరం ఉట్నూర్ మండల కేంద్రంలోని జీసీసీ డివిజనల్ కార్యాలయాన్ని సందర్శించారు. డివిజన్ లో జీసీసీ ద్వారా అమలవుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. డివిజనల్ కార్యాలయం నిర్మా ణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించటాని కి ప్రయత్నం చేస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజ నల్ మేనేజర్ జి. సందీ ప్ కు మార్, జూనియర్ మేనేజర్ గులాబ్ సింగ్, సిబ్బంది లింబారావు, సత్యనారాయణ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటరు తిప్పి పోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలి

**సిరికొండ లో ఎస్ఐ ఆర్ ప్రక్రి యను పరిశీ లించిన కాంగ్రెస్ పార్టీ దే టు దే ఇంచార్జీ అశ్విన్ రెడ్డి**



సిరికొండ, జూలై 7 (ప్రజా జ్యోతి) బోగస్ ఓట్లు తొలగించేందుకు ఎన్నికల కమిషన్ చేపడుతు న్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగి పోకుండా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ దే టు దే ఇంచార్జీ ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏలేటి అశ్విన్ రెడ్డి సిరికొండ లో ప్రతి ఇంటికి ఎన్యూమరే షన్ ప్రక్రియ గురించి స్థానిక బూత్ 158 లో బిఎల్ఓ, బి ఎల్ ఎ గొర్బండ్ సంజయ్ ద్వా రా అడిగి తెలుసుకొని వారి వెంట పరిశీలించారు. ఈ కా ర్యక్రమం లో సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మన్, సిరికొండ మండల సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు బొడ్డు దత్తాత్రి, జిల్లా కాంగ్రెస్ సెక్రట రీ షేక్ ఇమామ్, మైనారిటీ చై ర్మన్ ఎండీ రంజాన్, రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, కొండాపూర్ సర్పంచ్ లక్ష్మన్, ఉప సర్పంచ్ బాదు పటేల్, మాజి జడ్పీటీసీ చంద్రకళ రఘురామ్, మాజి అధ్యక్షులు ఎస్ కె ఇమామ్, ఆర్ జి పి ఎస్ అధ్యక్షులు సదానందం,రామారావు, రషీద్, గజానంద్, ఆఫీస్, ముక్రం, గెడం దత్తు తదితరులు పాల్గొన్నారు. అశ్విన్ రెడ్డి వెంటసోనాలా మండల పార్టీ అధ్యక్షులు పోతన్న, యువజన కాం గ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనేష్, పోశెట్టి, వసంత్‌రావు, రామ లక్ష్మన్ గౌడ్, నరేష్ గౌడ్, గోపు శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, తప్పు లేకుం డా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన భీంపూర్‌తో పాటు, గోన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కొన సాగుతు న్న ఓటర్ల సవరణ ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లు, బీఎల్ఓ ద్వారా గ్రామాల వారీగా ఓటర్ల జాబితా నుంచి తొలగించాల్సిన గైర్హాజరు, వలస వెళ్లిన వారు, మర ణించిన ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అ నంతరం రికార్డులను స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ఓటర్ల జాబితా డిజిటలై జేషన్ ప్రక్రియలో ఎలాంటిలో పాలు జరగకుండా జాగ్రత్తలు వహించాల న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు క ల్పించడమే ధ్యేయంగా పని చేయాలని, 18 ఏళ్లు నిండిన నూతన ఓటర్ల నుంచి ఫారం- 6' ద్వారా దరఖాస్తులు స్వీక రించి, వారి పేర్లను నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోన గ్రామ పంచాయతీ ఆవరణలో కలెక్టర్ మొ క్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ రమేష్, సూపర్‌వైజర్లు నర్సింహులు, విజయ్ కుమార్, స్థానిక సర్పంచ్ రంజాన్ తో పాటు బీ ఎల్ఓలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, ఓటర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘణంగా ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు ఆదిలాబాద్ జిల్లాలో మంగళ వారం ఘనంగా జరుపు కున్నా రు. ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేస్తూ వ్యవస్థాపక అ ధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన విజయాలను కొనియా డుతూ మిఠాయిలు తినిపిం చారు. కేక్ కట్ చేసి మిఠాయి లు పంచుకున్నారు. ఎస్సీ వర్గీ కరణకు తన అలుపెరగని పో రాటం చేసి విజయం సాధించిన ఆ మహానేత మందకృష్ణ మాదిగ చేసిన విజయాలను కొనియాడుతూ పుట్టినరోజు వేడుకల ను ఘనంగా జరుపు కున్నారు. మండల కేంద్రాల తో పాటు గ్రామాలలో కూడా ఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు మందకృష్ణ మాదిగ పు ట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.

**ఆదిలాబాద్ లో.....**

జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌర స్తాలో దండోరా జెండాను ఆవి ష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లా డుతూ 1994 జులై 7న ప్రకా శం జిల్లా ఈదుమూడి అనే కుగ్రామంలో 18 మంది యు వకులతో మొదలైన దండోరా ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అందరికీ సమానంగా రావాలనిదాని ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని, ఎస్సీ రిజర్వేషన్ల ను ఏ బి సి డి లుగా చేయాలని ఎన్నో ఆ టుపోట్లను ఎదురుదెబ్బలను వెన్నుపోట్లను పాలకుల కుట్ర లను, జైల నిర్బంధాలు అనేక అక్రమ బూటకపూ కేసులు తో ప్రభుత్వాల అణిచివేతలను అదరకుండా, బెదర కుండా తన మెడలో నల్ల కండువాతో ఎదిరిస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేసి 30 సంవత్సరాలకు వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఆ యొక్క ఫలితాలను పలాలను మాది గజాతి యువత విద్యార్థులు అందిపుచ్చుకొని జాతికి మా నవ వనరులుగా తయారై రా జ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. ఒకవైపు వర్గీకరణ ఉద్యమం చేస్తూనే మరోవైపు సామాజిక ఉద్యమాలను నిర్మించి పేదల కు సంక్షేమ ఫలాలు అందే వి ధంగా ఎమ్మార్పీఎస్ బలమైన పునాదిగా నిలిచింది,

**ఏప్రత్యే క తెలంగాణ కోసం ఉద్యమం.**

ఆరోగ్య శ్రీ పథకం, నిరాదరణ చెందిన అన్ని వర్గాలకు ఆసరా పెన్షన్లు, నాలుగు కిలోల నుండి ఆరు కిలోల రేషన్ బి య్యం పెంపు, ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ యాక్టును యదావిధం గా కాపాడటం, మహిళలపై దాడులు జరుగుతున్న నేప థ్యంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏ ర్పాటు, ఈ రోజు ఈ రాష్ట్రంలో దేశంలో దళిత గిరిజన బ డుగు బలహీన వర్గాల మీద ఎక్కడ దాడులు జరిగినా దౌ ర్జన్యాలు జరిగిన స్పందించే సామాజిక బాధ్యతగల సంఘంగా, ఈ దేశ ప్రధాన మం త్రులు అయితేనేమి రాష్ట్రప తులు ముఖ్య మంత్రులచే కీర్తించబడే ఏకైక సంఘం ఎమ్మార్పీఎస్ ఈ నేపథ్యంలో మందకృష్ణ మాదిగ నేతృ త్వంలో రాబోవు రోజుల్లో రా జకీయ శక్తిగా ఎదిగి ఈ రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించే దమెజార్టీ జనాభా కలిగిన మా దిగలకు హక్కు రాజ్యాంగ బద్ధంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈరోజు ఈ జెండా ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సంద ర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియ ర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య నాయకులు గుర్రాల ఆశన్న, ఆరేపల్లి గణేష్, కడ దారపు పోచన్న, పెద్దింటి సూ ర్యప్రసాద్, మేకల జితేందర్ వీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు నాందేవ్ విలాస్, రాచర్ల శరత్, సుద్దాల భాస్కర్, తది తరులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# 10న కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**విద్యాసంస్థల రాష్ట్ర వ్యాప్త బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు**

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రంలో ప్రభు త్వ విద్యను నిర్వీర్యం చేసే వి ధానాల కు వ్యతిరేకంగా, ప్రై వేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సం ఘాలు జూలై 10న పిలుపు నిచ్చిన కేజీ టు పీజీ విద్యాసం స్థల బంద్‌కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిం చింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ ఐ వై ఎఫ్ కార్యా లయంలో నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మా ట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభు త్వ పాఠశాలలను విలీనం చే యడం, విద్యార్థుల సంఖ్య పే రుతో పాఠశాలలను మూసి వే సే ప్రయత్నాలు, ఉపాధ్యా యులు, బోధనేతర సిబ్బంది, ఎం ఈఓ, డిఈఓ తదితర కీ లక పోస్టులను భర్తీ చేయక పోవడం వల్ల ప్రభుత్వ విద్య తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మరోవైపు పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు, గురుకు లాలు, మోడల్ స్కూళ్లు, కేజీ బీవీలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో భవనాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగు నీరు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఆ టస్థలాలు వంటి మౌలిక సదు పాయాల కొరత విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని ఆవేదన వ్య క్తం చేశారు. ప్రభుత్వం ప్రభు త్వ విద్యను బలోపేతం చే యాల్సింది పోయి ప్రైవేట్, కార్పొరేట్ విద్య ను ప్రోత్స హించే విధానాలను అమలు చేస్తోందన్నారు. ప్రైవేట్ వి ద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నా ప్రభుత్వం నియంత్రణలో విఫలమైందన్నారు. ప్రై వేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలను ఖచ్చితం గా అమలు చేయాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, బో ధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , ప్రభు త్వ విద్యాసంస్థలకు తగిన ని ధులు విడుదల చేసి నాణ్య మైన విద్య అందించాలని, ఎ న్ ఈ పి -2020 అమలుకు ముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, ప్ర జాసంఘాలతో విస్తృత చర్చలు నిర్వహించాలని ఏఐ వై ఎ ఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు ప్రభుత్వ విద్యను కాపాడడం, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉ చిత, అందుబాటు విద్యను అందించడం ప్రభుత్వ రా జ్యాంగబద్ధ బాధ్యత. ఈ బాధ్యత నుంచి ప్రభుత్వం త ప్పించుకోకుండా ప్రజల ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉంద న్నారు.అందువల్ల జూలై 10న జరిగే కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ ను విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తల్లి దండ్రు లు, ప్రజాసంఘాలు, ప్రజాస్వా మ్య వాదులు విజయవంతం చేయాలని ఏ ఐ వై ఎఫ్ ఆది లాబాద్ జిల్లా సమితి పిలుపు ని స్తోందన్నారు. ఈ కార్యక్ర మంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా నా యకులు ప్రితం, రమేష్,

# ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

గిరిజన ప్రాంతంలో నూతన పాఠశాల భవనం ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** గిరిజన విద్యార్థులకు వారి ఆవాసాల్లోనే నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం భీంపూర్ మండలం టెక్డిగూడ గ్రామంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరైప్రారం భించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను కలెక్టర్ ప రిశీలించి, వారి నైపుణ్యాలకు సంతృప్తి చెంది అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో శిథిలా వస్థకు చేరిన భవనం వల్ల హ నుమాన్ ఆలయ మందిరంలో నడిచిన బెల్సాయి రాంపూర్, టేకడి రాంపూర్ గిరిజన ప్రాథమిక పాఠశాలను, గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నిధులు మంజూరు చేసి నూత న భవనాన్ని నిర్మించి ప్రారం భించడం సంతోషంగా ఉందన్నారు. ప్రాథమిక దశలోనే పి ల్లలు భాషా నైపుణ్యాలు, ప్రాథమిక గణితం నేర్చుకుంటే ఉన్నత చదువులకు సులువుగా ఉంటుందని పేర్కొన్నారు.పిల్లలను రోజూ బడికి పంపాలని, ఉపాధ్యాయులు ఇచ్చే హోంవర్క్ చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశా లలో మరిన్ని మౌలిక వసతు లు కల్పిస్తామని హామీ ఇస్తూ, భవన నిర్మాణానికి సహకరించిన ఐటీడీఏ, ఇంజనీరింగ్ అధికారులు, గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి, ఇంటింటికి ఐదు మొక్కల చొ ప్పున గ్రామస్థులకు అందజేశారు. అనంతరం గ్రామంలోమం జూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాల పురోగతి నీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రారంభంకాని ఇళ్లను పక్షం రోజుల్లోగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ఏ టిడిఓ నిహారిక, హౌసింగ్ పిడి శంకర్, తహసీల్దార్ రమేష్, ఏం ఈ ఓ రాధాకృష్ణ, సర్పంచ్ కేశవ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపటేల్, తదితరులు పాల్గొన్నారు.

# 9 న ఇందిరా పార్క్ వద్ద ఆదివాసి గిరిజనుల మహా ధర్నా

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షు డు గోడం గణేష్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఆదివాసి గిరిజను ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న హైదరా బాదులోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్న ట్లు ఆదివాసి హక్కుల పోరా ట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షు డు గోడం గణేష్ తెలిపారు. మంగళవారం అదిలా బాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీలో స్థానిక ఆదివాసీ నాయకు లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 9న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా కు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అ ధ్యక్షులు గోడం గణేష్ మాట్లా డుతూ చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబా డాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, దాని కోసం కమిషన్ వెంటనే నియమిం చాలని, తెలంగాణ రాష్ట్రవ్యా ప్తంగా ఆదివాసులు సాగు చేస్తున్న 8 లక్షల ఎకరాల అటవీ భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని, 1/70, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, కొమరం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివా సీల ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని, ఆదివాసి నిరుద్యోగుల కోసం స్పె షల్ డిఎస్సి వెంటనే వేయాలని, ఐటీడీఏల పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంట నే భర్తీ చేయాలని, కోనేరు రం గారావు కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, తదితర డిమాండ్లతో హైదరా బాద్ లో జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి ధ ర్నాను విజయవంతం చేయా లనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తో పా టు వెట్టి మనోజ్ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి, అర్క శేషా రావు రాష్ట్ర కార్యదర్శి, గోడం రేణుక ఆదివాసీ మహిళా సం గం జిల్లా అధ్యక్షురాలు, ఉయి క ఇందిరా ఆదివాసీ మహిళా సంగం జిల్లా ఉపాధ్యక్షులు, సలాం వరుణ్ ఆదివాసి వి ద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,మర్సకోల అశోక్ ఆదివాసి విద్యార్థి సంఘం గౌ రవ అధ్యక్షులు, ఆత్రం గణప తి అదిలాబాద్ డివిజన్ అధ్య క్షుడు, కాత్లె పృధ్వీరాజ్ ఆది వాసి విద్యార్థి సంఘం ఇంద్రవె ల్లి మండల అధ్యక్షులు, వేడ్మ మా న్కుబాయి, బందుకే బలి రాం,వెట్టి బాలు, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఎన్నిక



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఎన్నిక రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్య క్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి మెరుగు జంపన్న ఈ ఎన్నికలకు ముఖ్య అతి థిగా హాజరయ్యారు. జిల్లాలో ని అన్ని మండల అధ్యక్షులు కలిసి జిల్లా కార్యవర్గం ఎన్ను కున్నారు. జిల్లా అధ్యక్షులుగా బద్దం రామచంద్రా రెడ్డి ఆడే గమ (కే) ఉపసర్పంచ్ ను ఎ న్నుకున్నారు. ప్రధాన కార్యద ర్శిగా తలంపుల రమేష్ మర్ల పెల్లి ఉపసర్పంచ్, ఉపాధ్యక్షు లుగా అరుణ్ రెడ్డి కుచులా పూర్, జాదవ్ అజయ్ సుంకిడి, చోహన్ రాహుల్ చిచ్చుద రి, కోశాధికారి గాటాక్రె సాగర్ చెప్రాల, కార్యదర్శులు గా కొత్త పల్లి ఆడేళ్ల మావలా, మంత్రి గంగారెడ్డి తాశీసి, గైక్వాడ్ గణే ష్ ధాబా కే, మోబిన్ దంతన పల్లి, కార్యవర్గ సభ్యులుగా తోకల రాజు సిరికొండ, పుం డ్రు విజయ బోథ్, రియాజ్ బజర్ హత్నూర్, నీలేష్ రెడ్డి పొ చ్చేర, సాయి చరణ్ రెడ్డి బోరి గామ, శ్రీకాంత్ రెడ్డి వర్తమ న్నూర్, బాగోజీ సాగర్ కొబ్బా యి ఉప సర్పంచ్ లను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఎ న్నికైన జిల్లా కార్యవర్గ సభ్యు లను రాష్ట్ర నాయకులు శాలు వాలు కప్పి సన్మానించారు.

## రోడ్డు పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజాజ్యోతి)** ప్రజలకు సురక్షితమైన, సౌక ర్యవంతమైన రవాణా అందిం చడమే లక్ష్యంగా రోడ్డు నిర్మా ణ పనులను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలతో నిర్దేశి త గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఈదులసావ ర్గామ్ నుంచి నిపాని మీదుగా అర్లీ(టీ) వరకు రూ.18 కోట్ల వ్యయంతో చేపడుతున్న రో డ్డు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. పనుల పురోగతిపై సం బంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వర కు రూ.5 కోట్లతో చేపట్టిన ప నులు పూర్తయ్యాయని, ప్రస్తు తం రూ.3 కోట్ల వ్యయంతోను మారు మూడు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రహదారిని పునర్నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. వర్షాకా లాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితం గా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారి పనుల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అవ సరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి, త్వరితగతిన రహదారిని అందుబాటులోకి తీసు కురావాలని సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సయ్య, కాంట్రాక్టర్ నవీన్, సుమన్, ఇంజినీరింగ్ అధి కా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఎస్ ఐ ఆర్ ఎ న్యుమరేషన్ పూర్తి చేయాలి

**తహసిల్దార్ సరిత**



**లక్ష్మణ చాంద, జూలై 7 (ప్రజా జ్యోతి)** ఎస్ ఐ ఆర్ ఎన్యు మరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను గడువు లోగా, అత్యంత వేగంగా పూ ర్తి చేయాలని తహసిల్దార్ సరిత అన్నారు. మంగళవారం రోజున వద్యాల్, కనకాపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మాత్రమే నిబంధనల ప్రకారం ఇంటింటికీ వెళ్లి ఈ ఫారాలను పంపిణీ చేయాలని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులకు గానీ, ఇతర వ్యక్తు లకు గానీ ఫారాలు పంపిణీ చే సే అధికారం లేదని తేల్చి చె ప్పారు. ప్రజల్లో ఎస్ఐఆర్ ప్రక్రి యపై అవగాహన పెంచేందు కు మీడియా, సామాజిక మా ధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయ డానికి తక్షణమే అదనపు హె ల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చే యాలని సూచించారు. అనంతరం ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట రాజు, ఏపీవో, ప్రమీల ఆర్ ఐ, నరేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ప్రక్రియకి పంచాయతీల సహాయ సహకారాలు



**కడెం, జూలై 7(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రి యకు గ్రామపంచాయతీల పా లకవర్గాలు పూర్తి సహాయ స హకారాలు అందజేస్తున్నాయి. కడెం మండలం లింగా పూర్ గ్రామ పంచాయతీలో ఎన్యూమరేషన్ ఫారం లు నింపడానికి ప్రత్యేకంగా ఐదు గురు సహాయకులను నియ మించి ప్రజలకు ఇబ్బంది కల గకుండా గ్రామ సర్పంచ్ కుమ్మ రి రంజిత్ కుమార్ , ఉప స ర్పంచ్ కమ్మల లక్ష్మి ,స్వామి పంచాయతీ కార్యదర్శి రాజు పాలక వర్గ సభ్యులు తమ సహాయ సహకారాలు అం దించారు.

## ఎన్యూమరేషన్ ప్రక్రియకి పం చాయతీల సహాయ సహకా రాలు



**కడెం, జూలై 7(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రి యకు గ్రామపంచాయతీల పా లకవర్గాలు పూర్తి సహాయ స హకారాలు అందజేస్తున్నాయి. కడెం మండలం లింగా పూర్ గ్రామ పంచాయతీలో ఎన్యూమరే షన్ ఫారంలు నింపడానికి ప్రత్యేకంగా ఐదు గురు సహాయకులను నియ మించి ప్రజలకు ఇబ్బంది కల గకుండా గ్రామ సర్పంచ్ కుమ్మ రి రంజిత్ కుమార్ , ఉప స ర్పంచ్ కమ్మల లక్ష్మి ,స్వామి పంచాయతీ కార్యదర్శి రాజు పాలక వర్గ సభ్యులు తమ సహాయ సహకారాలు అం దించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకుగిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులు



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 7 (ప్రజా జ్యోతి)** స్థానిక గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులు మెస్రం నాగేష్, పెందోర్ నాగ్నాథ్ క్రీడారంగం లో మరోసారి ప్రతిభ చాటు తూ ఆదిలాబాద్ లోని హాకీ జట్టుకు ఎంపిక కావడం కళా శాలకు గర్వకారణమైందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శివకృష్ణ తెలిపారు. వీరు ఆదిలాబాద్ జిల్లా జట్టుకు ఎంపికై త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో జిల్లా తరపున ప్రా తినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రి న్సిపల్, అధ్యాపకులు, విద్యా ర్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు ఆదిలాబాద్ కు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.కళాశాల పి.డి శ్రీనివాస్ అందించిన శిక్షణ, ప్రోత్సాహం వల్ల ఇదిసా ధ్యమైందని కళాశాల అధ్యా పకులు అభినందించారు.

## జెండాగూడా గ్రామ రైతుల కో సం హై పాయింట్ లోకెనాల్ ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్ కు విన్న వించిన జెండాగూడ రైతులు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** భీంపూర్ మండలం జెండాగూ డా డ్యాం కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతుల కోసం హై పాయింట్ లో కెనాల్ ఏ



ర్పాటు చేయాలని స్థానిక రై తులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భీం పూర్ మండలం బెల్సారి రాం పూర్ శివారులో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సల హాల మేరకు జంట సళ్ళ పద్ధ తిలో పత్తి సాగు చేస్తున్న రైతు గోవర్ధన్ తన పొలన్నీ జిల్లా క లెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. జంట సళ్ళ పద్ధతినీ రైతు వివరిస్తూ, వర్షాలు పడినా ఇబ్బంది ఉండదని, వ్యవసాయ పనులకు వీలుగా ఉంటుందని, అడవి పందుల నుండి పం టను రక్షించుకునే విలుతో పాటు అధిక దిగుబడి వస్తుందని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జెండాగూడ డ్యా మ్‌ను కలెక్టర్ సందర్శించగా, గ్రామ రైతుల కోసం హై పాయింట్‌లో కెనాల్ ఏర్పాటు చే యాలని స్థానిక రైతులు కోరారు. దీనిపై స్పందించిన కలెక్ట ర్, త్వరలోనే సంబంధిత అధి కారులను పంపి, పరిశీలన చే యించి పరిష్కారానికి చర్య లు చేపడతామని హామీ ఇ చ్చారు.అంతకుముందు భీం పూర్ మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శ్రీని వాస్ రెడ్డిని ఎరువుల యాప్ వినియో గం, మ్యాపింగ్, సరఫ రా వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ పరిశీలనలో త హసీల్దార్ రమేష్, రైతులు, గ్రా మస్తులు, రెవెన్యూ అధికారు లు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## సోనాలలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**సోనాల జూలై 07 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సుధీర్ రెడ్డి, సోనాల బిఆర్ఎస్ అధ్యక్షులు చిన్నయ్య పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పిస్తూ, బిఎల్ఓ లకు ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచిస్తూ, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో సహాయ సహకా రాలు అందిస్తూ, ప్రతి ఓటర్ను చైతన్యపరిచే బాధ్యత మన అందరి పై ఉంది ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల సందేహాలను నివృత్తి చేయవలసిన అవసరం ఉంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సుధీర్ రెడ్డి, చిన్నయ్య, సంతోష్, మరియు బిఎల్ఏ మద్దెల మహేష్ పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో ప్రముఖ ఒడిస్సీ కళాకారిణ అశాకూమారి



**దిలావర్ పూర్ , జూలై 7,( ప్రజాజ్యోతి ).** దిలావార్ పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ఒడిస్సీ నృత్య ప్రదర్శన చేశారు. ఢిల్లీ. ఐ.ఐ.టి పూర్వ అచార్యులు పద్మశ్రీ డా. కిరణ్ సేన్ సోసైటి ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియా క్లాసికల్ మ్యూజిక్ మరియు కల్చర్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి దేశమంతా భారతీయ నృత్యాలను పరిచయం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో ప్రముఖ ఒడిస్సీ కళాకారిణ అశాకూమారి తన నృత్య ప్రదర్శనతో అందరిని అలరించారు. తన నృత్యప్రదర్శన తో అలరించడమే కాకుండ దేశం లోని వివిధ సాంప్రదాయ నృత్యములను గూర్చి వివరిం చారు. భరతనాట్యం, కథకళి, ఓనం నృత్యాల లో ఉండే భంగిమల గురించి వివరించారు. ఒడిస్సి నృత్యంలో ఉండే అర్ధ దీర్ఘ చతురస్ర, భంగిమలను గూర్చి, వివిధ ముద్రలను గూర్చి విద్యార్థులకు వివరించారు. అసక్తి గల కొంత మంది విద్యార్థులతో ఒడిస్సీ నృత్యాన్ని అభ్యసనం చేయించారు . నృత్యాల ప్రాముఖ్యతలను, వాటి లాభాలను వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు వివిధ సాంప్రదాయ నృత్యాలను గూర్చి తెలుసుకోవడం ఒడిస్సీ నృత్యాన్ని ప్రత్యక్షంగా చూడటం, విద్యార్థులు అనృత్యాన్ని అభ్యసన చేయడం ప్రభుత్వం మా పాఠశాలకు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని దిలావార్ పూర్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సదానందం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తరుచుగా ఏర్పాటు చేస్తూ విద్యార్థులలో భారతీయ నృత్యాల పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ డి- అడిక్షన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్

**గంజాయి, మత్తు పదార్థాలని ర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ**

**వ్యసనగ్రస్తులకు వైద్య చికిత్స కల్పించి, గంజాయి రహిత జి ల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిది ద్దడమే లక్ష్యం**

**జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 7 (ప్రజా జ్యోతి)** గంజాయి, ఇతర మత్తు పదా ర్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలతో పాటు వ్యసన గ్రస్తులకు వైద్య చికిత్స అందించి వారిని సా ధారణ జీవితంలోకి తీసుకు రావడం పై ప్రత్యేక దృష్టి సారి స్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం స్థానిక రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో రిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డి-అడిక్షన్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు, వ్య సనగ్రస్తులకు అందించనున్న కౌన్సెలింగ్, పునరావాస సేవలపై వైద్య బృందంతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి సరఫరా, విక్రయం, రవా ణాపై కఠిన చర్యలు తీసుకోవ డంతో పాటు గంజాయికి బానిసైన వారిని గుర్తించి వారికి శాస్త్రీయ పద్ధతిలో వైద్య చికి త్స, మానసిక కౌన్సెలింగ్ అం దించడం ద్వారా శాశ్వతంగా వ్యసనం నుంచి బయట పడే లా చేయడం అత్యంత అవ సరమని అన్నారు. శిక్షతో పాటు సంస్కరణ కూడా సమా జానికి అవసరమని, అందుకే జిల్లా పోలీస్ శాఖ వైద్య శాఖ తో సమన్వయం



చేసుకొని డి- అడిక్షన్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు రు. జిల్లా వ్యాప్తంగా గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి, మత్తు ప దార్థాలకు బానిస అయిన వారిని గుర్తించి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో స్వచ్ఛందంగా డి-అడిక్షన్ సెంటర్ కు తరలించి చికిత్స అందించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చికిత్స అనంతరం మళ్లీ మత్తు పదార్థాల జోలి కి వెళ్లకుండా నిరంతర కౌన్సెలింగ్, పర్యవేక్షణ కూడా నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే పోలీసు లకు లేదా వైద్య అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకా రంతోనే గంజాయి రహిత ఆ దిలాబాద్ జిల్లాను నిర్మించ గలమని జిల్లా ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ డా. రాథోడ్ జై సింగ్, డి-అడిక్షన్ సెంటర్‌కు చెందిన సైకాలజి స్టులు, వైద్యులు, సీఐలు కె. నాగరాజు, బి.డి. ప్రేమ్ కుమా ర్, పోలీసు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పట్టణ ముఖ్య రహదారి డేంజర్ యమ డేంజర్

**పట్టించుకోని పాలకులు ప్రజాప్రతినిధులు**

**ఖానాపూర్ జూలై 7( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని ముఖ్య రహదారి జూనియర్ కళాశాల నుండి బస్టాండ్ వరకు గల ఆ రహదారి డేంజర్ యమ డేంజర్ గా తయారై వాహనదారులకు పాదాచారులకు ఇబ్బందిగా తయారైంది. ఖానాపూర్ మున్సిపాలిటీ అవ్వడం పాపమో పుణ్యమో తెలియడం లేదుకాని రోడ్డు విస్తరణ అంటూ ఎలాంటి నియమ నిబంధన లేకుండా మధ్యలో డివైడర్లు కట్టి ఇరువైపులా ఎలాంటి డ్రైనేజీలు నిర్మించకుండా మధ్యలో వదిలేయడం వల్ల తీవ్ర ఇబ్బందులతో పాటు ప్రమాదాలకు గురవుతున్నారు స్థానిక రహదారుల విశ్రాంతిభవనం నుండి తెలంగాణ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ నుండి కుడివైపు బస్టాండ్ లోకి చొరబడే మలుపులో విచ్చలవిడిగా ఫుట్పాల్ వ్యాపారులవల్ల ఆర్టీసీ బస్సులతో పాటు వాహనదారులకు పాదాచారులకు నానా నరకం కనిపిస్తుంది అలాగే నేరుగా ఫారెస్ట్ తహసిల్ కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ఇరుకైన రోడ్డు ఉన్నా పట్టణ మున్సిపాలిటీ అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టం మున్సిపాలిటీ వల్ల సామాన్య మానవులకు అధిక ఇంటి టాక్స్ లతో పాటు ఇతర పన్నులు పెరిగి ఉన్న ఉపాధి హామీ పథకం కాస్త పోవడం వల్ల సుమారు 6వెల మంది కార్మికులకు అన్యాయం జరిగింది మున్సిపాలిటీ వల్ల ప్రజలకు రహదారులతో పాటు వ్యాపారాలు అభివృద్ధి చెందడం పక్కనపడితే తీవ్ర ఇబ్బందులు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్నా పట్టించుకున్న నాథులే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు వాహనాల రాకపోకలు అధికం కావడం వల్ల ఒకదానికొకటి ఢీకొనడం తో పాటు ద్విచక్ర వాహనాల దారుల మధ్యలో ఇరుక్కొని తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నా రు దీనికి తోడు పట్టణంలో



వారంలో రెండుసార్లు సంతలు ఉండటం వల్ల మరింత ప్రమాదాలకు నెలవయ్యింది తప్ప ఈ రహదారి విస్తరణ ఎలాంటి సౌకర్యాలను ప్రజలకు చేకూర్చలేకపోయిందని పట్టణవాసులు ఆరోపిస్తూ ఆవేదన చెందుతున్నారు దీనికి రాజకీయ పార్టీలు తమ ప్రభావ్యాల కొరకు పాకులాడుతున్నారు తప్పపట్టణ ప్రజల ఇబ్బందులను స్పష్టంగా అర్థం చేసుకోలేక ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు తప్ప అభివృద్ధి పట్ల పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు అర్థాంతంగా వదిలేసిన విస్తరణ పనులతో తరచూ అవస్థలకు గురవుతున్న పరిస్థితులను అర్థం చేసుకొని పార్టీలకు అతితంగా పట్టణ ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు ఒకటై అభివృద్ధి చేసి ప్రజలు ఇబ్బందులు తొలగేందుకు చర్యలు తీసుకోవాలని,పట్టణ మున్సిపాలిటీ అధికారులతో పాటు డివిజన్ జిల్లా ఉన్నతాధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరుతున్నారు వర్షాకాలం వల్ల రహదారుల్లో డ్రైనేజీలు సక్రమంగా లేక నీరు నిండి ద్విచక్ర వాహనాలు కొట్టుకొని పోయే పరిస్థితులు కూడా రానున్న రోజుల్లో ఉన్న చిమ కుట్టినట్టు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పట్టించుకోవడంలేదని బహటంగా విమర్శిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని పట్టణ రహదారిని సరిచేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఆర్ఓ రమేష్



**దిలావర్ పూర్ , జూలై 7,( ప్రజాజ్యోతి ).**దిలావర్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని డిఆర్ఓ రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని కేజీబీవీ (ఖ+డీఎ) హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గానజ)లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినులు, సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సమావేశమై సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలపై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. అనంతరం కేజీబీవీ హాస్టల్‌లో విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యత, పరిశుభ్రత, హాస్టల్ సౌకర్యాల గురించి వారితో మాట్లాడి వివరాల ను తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం, ఆరోగ్య అవగాహన మరియు

## ఆదివాసి యువకుడికి అరుదైన అవకాశం



**ఇచ్చోడ, జూలై 7, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెంది న కాత్లె ఆనంద్ రావు కి అరు దైన అవకాశం లభించింది. నే పాల్ దేశంలో జరుగు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లో ఎవరెస్ట్ శిఖ రం అధిరోహణకు భారతదేశ ము నుండి ఐదుగురికి అవ కాశం రాగా అందులో తెలంగా ణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లా నుండి ఆనంద్ రావు కి అవకా శం రావడం విశేషం. ఈ సంద ర్భంగా కాత్లె ఆనంద్ మాట్లా డుతూనేపాల్ దేశంలో జూలై 27 నుండి ఆగస్టు 20 తేది వ రకు జరగబోయే ఎవరెస్ట్ బేస్ క్యాంపులో నాకు అవకాశం రావడం నా అదృష్టంగా భావి స్తున్నాను కానీ పేద కుటుం బంలో జన్మించిన నాకు అడ్మి షన్ ఫీజ్, నేపాల్ దేశానికి వె ళ్లడానికి రవాణా ఖర్చులు పె ట్టడానికి తీవ్ర ఇబ్బందులు ప డుతున్నానని, దాతలు ముం దుకు వచ్చి ఈ కార్యక్రమానికి అయ్యే 2,50,000 వేల రూపా యలను సహాయం చేసి ఆదు కోవాలని వేడుకుంటున్నాను అని అన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రాక

**వనపర్తి** బుధవారం రోజున రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.ఉదయం 9:15 నిమిషాలకు వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు 2.ఉదయం 9:30 గంటలకు 10 కోట్లతో చేపట్టనున్న పాలిటెక్నిక్ రాజ గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన.అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు

# చోరీ సొత్తు కొనుగోలు, రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

**296 కిలోల రాగి తీగలు, బొ లెరో మ్యాక్స్ పికప్, 5 మొ బైల్ ఫోన్లు స్వాధీనం**

**ఆరుగురు నిందితుల అరెస్ట్ రూ.3.55 లక్షల విలువైన చోరీ సొత్తు పట్టివేత**

**మావల ఇన్స్పెక్టర్ బిడి ప్రేమ్ కుమార్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ సొత్తును కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చే స్తున్న ముఠాను అరెస్ట్ చేసి, రూ.3.55 లక్షల విలువైన 29 6 కిలోల రాగి తీగలు, ఒక బొ లెరో మ్యాక్స్ పికప్ వాహనం, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు మావల ఎస్ హె చ్ ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆదివారం విశ్వసనీ య సమాచారం మేరకు మా వల పోలీసులు దాస్నాపూర్ గ్రామంలోని పిట్టలవాడ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వ హించారు. సాయంత్రం ఒక బొలెరో మ్యాక్స్ పికప్ వాహనాన్ని అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేయగా, ఇనుప స్క్రాప్‌తో పాటు 17 సం చుల్లో 296 కిలోల రాగి తీగలు లభ్యమయ్యాయి. వాటి మార్కెట్ విలువ సుమారు రూ.3.55 లక్షలు గా గుర్తించారు. విచారణలో ప్రధాన నింది తుడు షేక్ అయ్యూబ్ చోరీకి గురైన రాగి తీగలను తెలిసి కూడా కొనుగోలు చేసి నిజా మాబాద్‌కు తరలించి విక్రయి స్తున్నట్లు అంగీకరించాడు. అతనికి షేక్ అమర్ సహకరిస్తున్నట్లు వెల్లడించాడు. అలాగే దాస్నాపూర్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారులు మొహమ్మద్ అబ్దుల్ మతీన్ ఏ సొఫి క్, మొహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్, పంజేషా మహల్లాకు చెందిన మొహ మ్మద్ జావేద్, మొహమ్మద్ ఫైజ్ ఉద్దీన్ చోరీ సొత్తుగా అనుమా నిస్తున్న రాగి తీగలను విక్రయించినట్లు విచారణలో తేలింది.

**అరెస్టు చేసిన నిందితులు**



షేక్ అయ్యూబ్ నిజామాబా ద్, షేక్ అమర్,మొహమ్మద్ అబ్దుల్ మతీన్ ఏసొఫిక్, దాస్నాపూర్,మొహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్, పిట్టల వాడ రోడ్, దాస్నాపూర్, మొహమ్మద్ జావేద్, పంజేషా మహల్లా మొహమ్మద్ ఫైజ్ ఉద్దీన్, పంజేషా మహల్లాల ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు నిందితుల వద్ద నుంచి ఒక బొలెరో మ్యాక్స్ పికప్ వాహనం, 17 సంచుల్లో 296 కిలోల రాగితీగలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, సంబంధిత చట్టాల కింద కేసు నమో దు చేసి దర్యాప్తు కొనసాగిస్తు న్నట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యతిరేక రాజ కీయాలకు తెలంగాణలో తావు లేదు

**పార్టీ ఆదేశాలను పాటిస్తూ స ర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**సిరికొండ మండల్ సర్ అబ్జ ర్వర్ ఏలేటి అశ్విన్ రెడ్డి**

**సిరికొండ లో సర్ ప్రక్రియను ప రిశీలించిన ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రె డ్డి**



**సిరికొండ, జూలై 7, (ప్రజా జ్యోతి)**ప్రజాస్వామ్యం వ్యతిరేక రాజకీయాలకు తెలంగాణలో ఏమాత్రం తావులేదని పార్టీ ఆదేశాలు పాటిస్తూ సర్ పట్ల ప్రతి కార్యకర్త నాయకుడు అప్రమత్తంగా ఉండాలని సిరి కొండ మండల్ సర్ పరిశీల కుడు అశ్విన్ రెడ్డి అన్నారు.మంగళవారం సిరికొండ పట్ట ణ కేంద్రంలోని జరుగుతున్న సర్ ఎమ్యునరేషన్ ప్రక్రియను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి 158 బూత్ లోని బి ఎల్ ఓ, బిఎల్ ఎ-2 గోర్బాం డ్ సంజయ్ తో కలిసి డే టు డే డాటా ఏలేటి అశ్విన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భం గా అశ్విన్ అన్న మాట్లాడు తూ ఓటు అనేది ప్రజాస్వా మ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబి తాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతం గా ఎన్యుమరేషన్ ఫారాలను నింపేలా, సర్ ప్రక్రియను నిర్వ హించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాల ను సక్రమంగా నమోదు చేసు కోవాలని, ఎవరూ ఈ అవకా శాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు .ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న బి ఎల్ ఓ, బి ఎల్ ఎ 2లకు ప్రజలు స హకరించాలని, అవసరమైన పత్రాలను అందించి ఎన్యు మరేషన్ ప్రక్రియను విజయ వంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండల్లో ప్రస్తుతం దాదాపు 70 నుండి 80% వరకు ప్రక్రి యి పూర్తయ్యిందని ఇలాగే చురుకుగా ఈ ప్రక్రియను మ రికొంత మంది సిబ్బంది పెట్టి తొందరగా పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటరు జాబితాలో గందర గో ళం సృష్టించి ఓట్లను తొలగిం చడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్నదే బీజేపీ ప్రయ త్నం అని కానీ తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీ యాలకు తావు లేదన్నారు. సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ కార్యకర్తలు బిఎల్ ఎ-2 లు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కార్యక్ర మంలో ప్రతి పౌరుడు బాధ్య తాయుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిరికొండ మండల అ ధ్యక్షులు కంచం లక్ష్మణ్, సిరి కొండ మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డు ద త్తాత్రి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఇమామ్, మైనార్టీ చైర్మన్ రం జాన్, రాంపూర్ సర్పంచ్ ప్రవీ ణ్, కొండాపూర్ సర్పంచ్ లక్ష్మ ణ్, ఉపసర్పంచ్ బాదు పటే ల్, మాజీ జీపీటీసీ చంద్రకళ రఘురాం,మాజీ మండల అ ధ్యక్షులు ఎస్ కె ఇమామ్, ఆర్ జి పి ఆర్ ఎస్ మండల అధ్య క్షులు సదానందం, రామారా వు,రషీద్,గజానంద్,ఆఫీస్,ముక్రం,గేడం దత్తు,బోథ్ ని యోజకవర్గ యువజన కాంగ్రె స్ ఉపాధ్యక్షులు గుడాల అనీ ష్, సోనాల మండల అధ్యక్షు డు గాజుల పోతన్న, కసిరే పో తన్న,కిషన్,నరేష్ రెడ్డి.గోపుల శివ,నడికుంట ప్రవీణ్, రాంల కృష్ణ గౌడ్, మనోజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యుడిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తెలంగాణ శాసనసభ 2026?27 సంవత్సరానికి ప్రకటించిన కమిటీల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒకేసారి రెండు కీలక శాసనసభ కమిటీలకు సభ్యులుగా నియమితులవడం గర్వకారణం.తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ (అనీఎఎతిబిబివవ నీని చివశ్రీటజీీవ నీట ఓతినినీతీతిబితివబ) సభ్యునిగా, అలాగే రూల్స్ కమిటీ (ళీబీశ్రీవబ అనీఎఎతిబిబివవ) సభ్యునిగా నియమితులయ్యారు.మైనారిటీల సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంతారావు, సభ్యులు గా మేఘారెడ్డి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి ప్రభుత్వానికి సూచనలు చేసే బాధ్యతలను నిర్వర్తించనున్నారు.అదేవిధంగా, రూల్స్ కమిటీ అధ్యక్షులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యుడిగా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు.ఒకేసారి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించడం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా చెప్పవచ్చు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, శాసనసభ స్పీకర్ కి, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసనసభ కమిటీల్లో చురుకుగా పనిచేసి, రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

## రీబర్త్ సినిమాకు కళాకారుల ఎంపిక పూర్తి

**గోదావరిఖని :** కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కళాకారులు పాల్గొన్న ఆడిషన్స్ సోమవారం నాడు (06-07-2026) స్నేహ సాహితి గ్రంథాలయం, మార్కండేయ కాలనీ, గోదావరిఖని లో ఆసవి క్రియేషన్స్ - అమేజింగ్ స్టార్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించబోవు చిత్రం ×"రీబర్త్- మరో జన్మ ఉందో లేదో "× కోసం ఆడిషన్స్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల నుంచి అనేకమంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్మాత అశోక్ వేములమరియు దర్శకుడు ××కొత్తూరు ప్రసాద్ చారి వ్యక్తిగతంగా ఆడిషన్స్ నిర్వహించి, సినిమాకు అవసరమైన కీలక పాత్రలకు కళాకారులను ఎంపిక చేశారు.నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో అద్భుతమైన కళాకారులు ఎంతోమంది ఉన్నారు. సినిమాకు అనువైన అనేక లొకేషన్లు కూడా ఇక్కడ సులభంగా అందుబాటులో ఉన్నాయి. మా రీబర్త్ మరుజన్మ ఉందో లేదో చిత్రం సందేశాత్మక ఇతివృత్తంతో తెరకెక్కుతోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దర్శకులు, నిర్మాతలు, సాహిత్యవేత్తలు, నటీనటులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరికీ నిర్మాత ఆసవి క్రియేషన్స్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## 13నుంచి ఆల్బండజోల్ మాత్రలు పంపిణి.

**జయశంకర్ భూపాలపల్లి** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.?జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివార్మింగ్ డే ముందస్తు ఏర్పాట్లపై విద్యా, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు

# భార్యను హత్య చేయాలని గొంతు కోసిన భర్తకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, పదివేలు జరిమానా

**17 మంది సాక్షుల విచారణ**

**శిక్ష విధించిన సీనియర్ సివిల్, అసిస్టెంట్ సెషన్స్ న్యాయ మూర్తి సీఎం రాజ్యలక్ష్మి**

**శిక్ష పడటంలో కృషిచేసిన సి బ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 7 (ప్రజా జ్యోతి)** భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తూ, అనుమానంతో ఆమెగొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడి కి ఆదిలాబాద్ కోర్టు 7 సంవ త్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు

**వివరాలిలా ఉన్నాయి**

మహారాష్ట్ర రాష్ట్ర యావత్మాల్ జిల్లా, ఉమర్ ఖేడ్ తాలూకా, కథం ఉలా గ్రామానికి చెందిన కన్నాడే తుకారాం (35) ప్రస్తుతం ఇంద్రవెల్లి మండలం ధనోర గ్రామంలో నివాసం ఉంటూ తన భార్య కన్నాడే రాధ ను అదనపు కట్నం కోసం, అ నుమానంతో తరచూ శారీర కంగా, మానసికంగా వేధించే వాడు. ఈ క్రమంలో 25- 02- 2021 మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు ఆమెను హత్య చేయాలనే ఉద్దేశంతో పదునైన బ్లేడ్‌తో గొంతు కోసి తీవ్రంగా గాయపరిచాడు. బాధి తురాలి కేకలు విన్న గ్రామస్తు లు అక్కడికి చేరుకోగా నింది తుడు పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితు రాలిని చికిత్స నిమిత్తం ఆది లాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి సో దరుడు అంబట్‌వార్ దిలీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇం ద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.19/2021గా అప్పటి చ ట్టంలోని సెక్షన్ 498(ఎ), 307 ఐపీసీ కింద కేసు నమోదు చే శారు. ఇంద్రవెల్లి ఎస్సై నాగ నాథ్ విచారణ చేసి, దర్యాప్తు నిర్వహించి, పకడ్బందీ సాక్ష్యా ధారాలతో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూట ర్ షాహినీ సుల్తానా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అ ధికారి సీహెచ్ నరేందర్ సమ న్వయంతో 17 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన సీ నియర్ సివిల్ జడ్జి అసిస్టెం ట్ సెషన్స్ జడ్జి సి.ఎం. రాజ్య లక్ష్మి నిందితుడిపై నేరం రుజు వైందని నిర్ధారించి, సెక్షన్ 23 5(2) సీఆర్‌పీసీ ప్రకారం 7 సం వత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనపు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. అనంతరం నిందితుడిని ఆదిలాబాద్ జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నింది తుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఇంద్రవెల్లి పోలీసు సిబ్బంది, కోర్టు డ్యూటీ అధికారి సీహెచ్ నరేందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహినీ సుల్తా నాలను జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## చింతలవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ఘన విజయం

**ప్రజల విశేష స్పందన.. భారీగా హాజరైన కాంగ్రెస్ నాయకులు**

**ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పింపు**

**తాండూర్:** తాండూర్ మండలంలోని చింతలవాడలో ఈరోజు నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీ కాశిపాక రాజేష్, బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ కాజా పాషా, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్, వైస్ ప్రెసిడెంట్ మొమిన్ అలీ, బీఎల్ఏ కోఆర్డినేటర్లు ఎండి గౌస్, మేడి శంకర్, బీఎల్ఏ పెద్దబోయిన రవీందర్, అలాగే కాంగ్రెస్ నాయకులు జైన్ సాంబయ్య, పప్పీ, దుర్గం మహేందర్, కోప్లి పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు

## రామడుగు తాహసిల్దార్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు:

**రామడుగు:** ఇటీవల రామడుగు తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమల్లు ను యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్‌మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన సమర్థవంతమైన సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి తాసిల్దార్ రాజమల్లు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు కోరారు.దీనికి స్పందించిన తాసిల్దార్ దాసరి రాజమల్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తాసిల్దార్ రాజమల్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల యువ నాయకులు మదం శివ పోచంపల్లి నరేష్ జవ్వాజి అజయ్ పూసల వేణు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ డివిజన్ లో రామగుండం మేయర్ మహంకాళి స్వామి పర్యటన

**స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు**

**రామగుండం కార్పొరేషన్ నగర మేయర్ మహంకాళి స్వామి.**

**గోదావరిఖని :** రామగుండం మేయర్ మహంకాళి స్వామి స్వచ్ఛ రామగుండం భాగంగా 4వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అధికారులతో సమీక్ష నిర్వహించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లో స్థానిక కార్పొరేటర్ కంకల మౌనిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

## విద్యుత్ జూనియర్ లైన్ మెన్ ఈరన్న ప్రాణాలను కాపాడాలి

**విద్యుత్ డిఈ కి వినతి పత్రం సమర్పణ**

**ఎమ్మిగనూరు :** మ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న విద్యుత్ శాఖ లో జూనియర్ లైన్ మెన్ గా గత 7 యేళ్ళు గా పని చేస్తు విధుల్లో భాగంగా జులై 6 వ తేదీన పరమాన్ దొడ్డి గ్రామం లో ఒ రైతు వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఈరన్న ను బ్రతికించడానికి కృషి చేయాలని పరమాన్ దొడ్డి గ్రామస్థులు తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కోరారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డిఈ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బనవాసి బసిరెడ్డి, పరమాన్ దొడ్డి గ్రామస్థులు గొల్ల రంగన్న మాటలాడుతు ఈరన్న తీవ్రంగా రక్త గాయలు తో ఎమ్మిగనూరు, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఇక్కడ వైద్యం చేయడానికి అవకాశం లేదని చెప్పడంతో వైద్యులు సలహా మేరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెల్లాం.అక్కడ వైద్యం చేయడానికి 30నుండి 40 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఇంత డబ్బు ఖర్చు చేసే స్థితిలో ఈరన్న కుటుంబము లేదు. పేదరికం తో బాధపడుతున్న ఈరన్న వైద్యం కు

## రైతులు వ్యవసాయ పంటల సాగు సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలి...

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం..**

**జమ్మికుంట :** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో వ్యవసాయ సాగు సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, రైతులకు సూచించారు. ప్రభుత్వం అనుమతి పొందిన ఎరువుల దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని తప్పనిసరిగా కొనుగోలు చేసిన రసీదు బిల్లును భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఎరువుల దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించాలని కృత్రిమ కొరత సృష్టించడం అధిక ధరలకు విక్రయించడం బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల జాబితా స్పష్టంగా ప్రదర్శించాలని తగిన నిల్వలను ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు సూచించారు...

## ఎన్‌హెచ్-44పై నిఘా మరింత పటిష్ఠం

**తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ**

**మెదక్ తూప్రాన్ :** జాతీయ రహదారి-44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఎన్‌హెచ్-44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దోస్త్- 2026 ప్రవేశాల్లో రాష్ట్రంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు ప్రథమ స్థానం

**కరీంనగర్ :** దోస్త్ 2026 డిగ్రీ ప్రవేశాల్లో కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) రాష్ట్రవ్యాప్తంగా 1,561 అడ్మిషన్లతో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. మూడు విడతల కౌన్సెలింగ్ ద్వారా ఈ ప్రవేశాలు పూర్తయ్యాయని, మిగిలిన సీట్లను దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా సీట్లు పొందని విద్యార్థులు స్పెషల్ ఫేజ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే జూలై 10 నుంచి 13 వరకు ఇంట్రా-కాలేజ్ ఫేజ్ ద్వారా కోర్సుల మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని, జూలై 14న అలాట్‌మెంట్ విడుదల కానుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను అభినందించారు.